ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, జూలై 27, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VII సంబరు -- 5

శకసంవత్సరము - 1924, శ్రావణం - 5

**SATURDAY, THE 27th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VII No. - 5**

***5- SRAVAN , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాష్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( ఎనిమిదవ సమావేశము : పదకొండవరోజు )
**శనివారము, జూలై 27, 2002**
**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. సంతాప ప్రతిపాదన

భారత ఉప రాష్ట్రపతి శ్రీ క్రిషన్ కాంత్ గారి మృతిపట్ల

------

## సభా కార్యక్రమము

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): మేడమ్, పోలీసు ఎక్సెసెస్ ఈ రాష్ట్రంలో ఎక్కువ అయ్యాయి. చిత్రహింసలు పెడుతున్నారు. ఫేక్ ఎన్‌కౌంటర్స్ జరుగుతున్నాయి. దయచేసి మేము ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఎలౌ చేయండి.

(కాంగ్రెస్ సభ్యులు లేచి నిలబడి వాయిదా తీర్మానాన్ని అనుమతించాలని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ కె. ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ): అధ్యక్షా, పోలీసు దౌర్జన్యాల మీద We have given an adjournment motion. This is an important adjournment motion. Kindly consider it.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు): మేడమ్, దీన్ని తప్పకుండా ఈరోజు ఎలా చేయండి, డిస్కస్ చేద్దాం . ఫేక్ ఎన్‌కౌంటర్స్ ఎక్కువ అయ్యాయి, పొలిటికల్ కేసులు ఎక్కువ అయ్యాయి.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, పొలిటికల్ కేసులు పెడుతున్నారు. కర్నూలు, గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలలో పోలీస్ ఎక్సెసెస్ ఎక్కువ జరిగాయి.

డా. ఎం . తిప్పేస్వామి(పలమనేరు): అధ్యక్షా, కాంగ్రెస్ అంటేనే కేసులు పెడుతున్నారు. ఇది చాలా అన్యాయం . ఇంత అన్యాయం అయితే ఎలా మేడమ్? ఏమి తప్పు లేకపోయినా కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లంటేనే కేసులు పెడుతున్నారు. డిపార్టుమెంటులో ఒక రూలు లేదు, పద్ధతి లేకుండా పోయింది.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy garu and others regarding Police excesses on BCs, S.Cs, S.Ts, Women, Minorities etc., in the State has been disallowed.

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్, మినిస్టర్ గారిచే ఒక స్టేట్‌మెంటు ఇప్పించండి. ఇది చాలా ముఖ్యమైన విషయం .

శ్రీ కె. ఆర్.సురేష్ రెడ్డి: మేడమ్, ఇది చాలా ముఖ్యమైన విషయం . రోజూ పేపర్లలో వస్తోంది. Kindly consider this adjournment motion. Let the Government react on this issue. Let them give a statement. We won't like to waste the precious time of this Honourable House.

మేడమ్ స్పీకర్: మనం ఇంతకు ముందే ఒక డెసిషన్ తీసుకున్నాం . సమావేశాల చివరి రెండు రోజుల్లో సీజనల్ కండీషన్స్, అదే విధంగా ముఖ్యమంత్రి గారి హామీల మీద డిస్కస్ చేయాలని అనుకున్నాం . మిగతా ఎజెండాను ప్రక్కన పెట్టి మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం మీద చర్చిద్దామంటే నాకెటువంటి అభ్యంతరం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎస్. విజయరామారాజు(నాగూరు): అధ్యక్షా, ఈ విషయంపై మంత్రిగారిచే ఒక స్టేటుమెంటు ఇప్పించడానికి అభ్యంతరమేమిటి?

మేడమ్ స్పీకర్: చాలా మంది గౌరవ సభ్యులు స్పెషల్ మెన్షన్స్ ఇచ్చారు. వాటిని టేకప్ చేయాల్సి వుంది. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): మేడమ్, హోం మినిస్టర్‌గారు స్టేటుమెంటు ఇవ్వడానికి రెడీగా వున్నారు. దయచేసి స్టేటుమెంటు ఇప్పించండి. ఇది చాలా ముఖ్యమైన విషయం .

డా. ఎం . తిప్పేస్వామి: అధ్యక్షా, పోలీసులు అమాయకులను వేధిస్తున్నారు. ఏమన్నా అంటే రౌడీషీట్స్ ఓపెన్ చేస్తున్నారు. దళితుల మీద, ఎస్.సి. ల మీద అన్యాయంగా కేసులు పెట్టి హింసిస్తున్నారు.

మేడమ్ స్పీకర్‌: మీకు ఎజెండా అక్కర్లేదా? ఎజెండాను ప్రక్కకు పెట్టి దీన్ని డిస్‌కస్ చేద్దామంటే ఓ.కె. This is not correct, kindly resume your seats. క్వశ్చన్ అవర్‌లో ఎప్పుడైనా కొంత టైము వృధా కావలసిందేనా?

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః మేడమ్, వారి పరిపాలన ఆవిధంగా వుంది. పొలిటికల్ కేసులు పెడుతున్నారు, అమాయకులను హింసిస్తున్నారు. Let the Minister make a Statement on this issue.

SRI D. NAGENDER: Madam, these are called ''కక్ష సాధింపు చర్యలు. If this is the attitude of the Government, we cannot survive. You have to come to our rescue Madam.

డా. ఎం . తిప్పేస్వామిః మేడమ్, నా నియోజకవర్గంలో చాలా అన్యాయం జరుగుతోంది. విపరీతంగా కేసులు పెడుతున్నారు. దళిత వర్గాలను హింసిస్తున్నారు.

మేడమ్ స్పీకర్‌: ఈరోజు ఎజెండాను ఏమి చేద్దాం? మీరు అడిగితేనే కదా ఈ ఎజెండాను ఈరోజు పోస్ట్ చేసింది. మళ్లీ ఎప్పుడు ఎందుకు డీవియేట్ అవుతున్నారు? దయచేసి కూర్చోండి.

SRI K.R. SURESH REDDY: Madam, let the Minister give a statement. Let them come out clean. ఏదైనా ఇష్యూ మీద మినిస్టర్ స్టేటుమెంటు ఇవ్వడం సాంప్రదాయం .

మేడమ్ స్పీకర్‌: ఈరోజు క్వశ్చన్ అవర్‌ను 9.30 క క్లోజ్ చేస్తాను.

SRI K.R. SURESH REDDY: Madam, can I make an appeal? Can I make one request?

MADAM SPEAKER: No. ఆల్‌రెడీ ఈరోజుకు సంబంధించి మనం ఎజెండా పెట్టుకున్నాం . మీరు ఈవిధంగా సభా సమయం వృధా చేస్తే ఎలా? దయచేసి కూర్చోండి.

ఉ. 8.40

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు మీరు చాలా ఫర్మ్‌గా ఉన్నారు.

మేడమ్ స్పీకర్‌: బికాజ్, దిసీజ్ లాస్ట్ డే.

శ్రీ ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట)ః చిన్నారెడ్డిగారి మీద అన్యాయంగా కేసు పెట్టారు. జిఒ ఇచ్చి కేసు పెట్టారు.

డా. జి.చిన్నారెడ్డిః గవర్నమెంట్ జిఒ ఇచ్చి కేసులు పెట్టిస్తుంది.

శ్రీ డి.నాగేందర్‌ః కాంగ్రెసు వాళ్లకు ఈ కేసులు కొత్త కాదు. డాక్టరుగా ఇంజెక్షన్ ఇచ్చేది నీకు కొత్త కదా.

(కాంగ్రెసు సభ్యులు అందరూ వారి సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌ః అధ్యక్షా, ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్ చూస్తే రిగార్డింగ్ పోలీస్ ఎక్సెసెస్ ఎట్‌సెట్రా అని అన్నారు. ఎట్‌సెట్రా సంగతి పూర్తిగా చెబితే అసలు సంగతి అందులో ఉందేమో చూస్తాము. ఒక జనరల్ నోటీసు ఇచ్చి డిబేటు చెప్పమంటే

ఐ have no objection. శాంతిభద్రతల పరిస్థితి గురించి మాట్లాడడానికి నాకు అబ్జక్షన్ లేదు. Kindly provide me sufficient time to answer their questions. మీరు సఫిషియంట్‌గా టైమ్ ఇస్తే నాకు అభ్యంతరం లేదు. జనరల్‌గా చెప్పి స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఎలా? మొత్తం డిబేటుకు అలౌ చేస్తారా? తమరు ఆలోచన చేయాలి. ప్రతి దానికి ఎన్నోసార్లు ఆన్సర్ చేశాము. ఈ రోజు కూడా ఆన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. సఫిషియంట్ టైమ్ ఇచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వమంటే ఇస్తాను. What type of information? స్పెసిఫిక్ ఇష్యూస్ రెయిజ్ చేస్తే బాగుంటుంది. It is not like that. దీనికి ఎలా ఇవ్వాలి మీరే చెప్పండి. మీ డైరెక్షన్‌ను బట్టి ఇస్తాను. The only thing is you have to guide us.

శ్రీ పి.జగన్మోహన్ రావు: సభ్యులు రెయిజ్ చేసిన వాటి గురించి చెప్పమనండి.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి: మంత్రిగారు జనరలైజ్ చేస్తున్నారు. Police excesses on SCs/STs/BCs, Women and Minorities etc. మేము ఎలా ఇంటర్‌ప్రిట్ చేస్తామో, మీరు ఎలా ఇంటర్‌ప్రిట్ చేస్తారో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత చెప్తాము.

మేడమ్ స్పీకర్: రెగ్యులర్ ఎజెండా ఏమి చేద్దాము. ఒకసారి అలౌ చేసిన తరువాత ఎలా?

SRI K.R. SURESH REDDY: One appeal. Let the Hon'ble Minister make a statement. We have been very specific for the last couple of years. పోలీస్ ఎక్సెసెస్ చాలా ఎక్కువగా పెరిగిపోయాయి.

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ అలౌ.

శ్రీ డి. నాగేందర్: హోమ్ మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ బ్రీఫ్‌గా ఇస్తాము. ఇఫ్ యు .......

SRI K.R. SURESH REDDY: Let the Government make a statement. We will prove that there is Police excess. వారు స్టేట్‌మెంట్ ఇస్తే వి విల్ ప్రూవ్ ఇట్.

శ్రీ డి. నాగేందర్: చాలా క్లియర్‌గా కనిపిస్తుంది. కాంగ్రెసు పార్టీ కార్యకర్తల మీద కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: ఇప్పటికే 15 నిమిషాలు అయిపోయింది. 9.30 గంటలకు క్వశ్చన్ అవర్ అయిపోతుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## మహబూబాబాద్ డివిజన్, ఇనుగుర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రశ్న నెం .91(4549 – క్యు)

శ్రీ శ్రీరామ్ భద్రయ్య (మహబూబాబాద్)– గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ) మహబూబాబాద్ రెవిన్యూ డివిజన్‌లోని అత్యంత జనాభా గల ఇనుగుర్తి గ్రామంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) గతంలో కేసముద్రం మండల ప్రధాన కార్యస్థానం వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన మాట వాస్తవమేనా?
ఇ) అయితే, దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి (డా. ఎన్.జనార్థన్ రెడ్డి)**

అ) వరంగల్ జిల్లా, కేసముద్రం మండలంలో ఇప్పటికే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పని చేస్తున్నది.
ఆ) అవునండీ.
ఇ) ఇది పరిశీలనలో ఉంది.

శ్రీ శ్రీరామ్ భద్రయ్య: అధ్యక్షా, మహబూబాబాద్ నియోజక వర్గంలోనే అత్యధిక జనాభా గల గ్రామం ఇనుగుర్తి. ఆ గ్రామ జనాభా పదహారు వేలు ఉంటుంది చుట్టూ పది గ్రామాలకు, 50 తాండాలకు ఇది కూడలి. దళితులు, బడుగు బలహీన వర్గాల వారు నివసించే ప్రాంతం . ఈ ప్రాంతంలో కనీస సౌకర్యాలతోబాటు, కనీస వైద్య సదుపాయాలు లేక పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి మంత్రిగారు అక్కడ పిహెచ్‌సి సెంటర్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డి: అధ్యక్షా, ఇనుగుర్తి గ్రామంలో త్వరలోనే పిహెచ్‌సి సెంటర్ మంజూరు చేయడం జరుగుతుంది.

శ్రీ శ్రీరామ్ భద్రయ్య: మేము చాలా రోజుల నుండి ఎదురు చూస్తున్నాము. ఎప్పటి లోగా మంజూరు చేస్తారు? అప్పటి వరకు ఆరోగ్య కేంద్రాన్ని ఒక ప్రయివేటు బిల్డింగులో ఏర్పాటు చేసి డాక్టర్సుతో ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు గైకొంటారా?

శ్రీ ఎమ్.ధర్మారావు(హన్మకొండ): అధ్యక్షా,హన్మకొండలోని హసన్‌పర్తి మండలంలో నిర్మాణం చేసిన ప్రైమరీ హెల్త్ సెంటర్ 30 బెడ్డెడ్ హాస్పిటల్‌లో సౌకర్యాలు లేక స్టాఫ్ పాటర్న్ సరిగా లేక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ శాంక్షన్ చేయక పోవడం వల్ల గత ఐదు సంవత్సరాల నుండి ఖాళీగా పడి ఉంది. వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?
ఉ. 8.50

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానమిస్తూ త్వరలోనే టేకప్ చేస్తామన్నారు. బి ప్రశ్నలో whether it is a fact that the Chief Minister has promised to establish the said Primary Health Centre in the public meeting held at Kesamudram Mandal headquarter, in the past అని అడిగారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో "యస్, ఇట్ ఈజ్ అండర్ కన్‌సిడరేషన్ " అని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ప్రామిస్ చేసారు, ఈ కన్‌సిడరేషన్ ఎప్పుడు పూర్తి అవుతుంది?

శ్రీ ఇ. దయాకర్‌రావు(వరదన్నపేట) : మేడమ్ స్పీకర్, తెలంగాణా జిల్లాలలో వరంగల్ పెద్ద పట్టణం . అక్కడ ఎం .జి.ఎం . హాస్పిటల్ పేదలుకు సేవ చేస్తున్నది. ఇది 750 బెడెడ్ హాస్పిటల్‌గా వుండింది, అయితే ముఖ్యమంత్రిగారు వరంగల్‌కు వచ్చినప్పుడు దీనిని వెయ్యి బెడెడ్ హాస్పిటల్‌గా చేస్తామని మాట ఇచ్చారు. అందుకు మంజూరీ కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఇప్పుడు సి.ఎం .గారు 10 కోట్లు మంజూరు చేసారు. ఇంకా రెండు కోట్లు అయితే పూర్తిగా థౌజండ్ బెడెడ్ హాస్పిటల్ అయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల దయచేసి ఆ రెండు కోట్లను కూడా రిలీజ్ చేయవలసిందిగా మీద్వారా

కోరుతున్నాను.  ఇక మా దగ్గర ఐనవోలు, పర్వతగిరిలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు స్వంత బిల్డింగ్స్ లేవు. పర్వతగిరిలో వున్న హాస్పిటల్ కూలిపోయే పరిస్థితి ఉన్నది. ఐనవోలులో ప్రైమరీ హెల్త్ సెంటర్ సాంక్షన్ అయి రన్ అవుతున్నది. కాబట్టి ఆ రెండు చోట్ల కూడా బిల్డింగ్స్ సాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం .ఎస్. పార్థసారధి (కదిరి) : అధ్యక్షా, కదిరి నియోజకవర్గంలోని మదిగుప్ప మండలం అతి పెద్ద మండలం . అక్కడ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే తలపుల మండలానికి 30 బెడెడ్ హాస్పిటల్‌ను మంజూరుచేస్తామన్నారు. ఎప్పుడు మంజూరు చేస్తారు?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలోని కుందుతారులో పి.హెచ్.సి. ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఉంది. అది కొండ ప్రాంతం, 15 గ్రామాలకు కేంద్రం . అక్కడ పి.హెచ్.సి. ని ఏర్పాటుచేసే ఆలోచన ఉందా?

శ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి (నరసంపేట) : గూడూరు మండలంలోని హాస్పిటల్‌ను 30 బెడెడ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అయితే అక్కడికి ఫర్నిచర్‌ను పంపించారు కాని బిల్డింగ్ లేదు, డాక్టర్స్ లేరు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయవలసిన అవసరం ఉంది, ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ పి. సాంబశివ రాజు (సత్తివాడ): అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని నెల్లిమర్లలోగల ఆరోగ్య కేంద్రాన్ని గత 6 సంవత్సరాల క్రితం 30 బెడెడ్ హాస్పిటల్‌గా కన్వర్ట్ చేసి కోట్ల రూపాయల బిల్డింగ్స్ కట్టడం జరిగింది. కాని నేటివరకు స్టాఫ్‌ను పోస్ట్ చేయలేదు. స్టాఫ్‌ను ఎప్పుడు పోస్ట్ చేస్తారో మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, గతంలో వరల్డ్ బ్యాంకు నిధులనుంచి చాలా హాస్పిటల్స్ కట్టారు. భవనాలు లేని పి.హెచ్.సి. లు ఇంకా చాలా ఉన్నాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రాజెక్టును చేపట్టి పి.హెచ్.సి. ల కొరకు పర్మినెంట్ భవనాలను నిర్మించడానికి ఆలోచన చేస్తుందా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకానికి వైద్య సౌకర్యాన్ని కల్పించడానికి పి.హెచ్.సి. లను ఏర్పాటుచేయడం జరుగుతోంది. ముఖ్యంగా అందులో పనిచేసే డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రిగారు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. ఈమధ్య నేను కరీంనగర్ జిల్లాలో గతంలో తాలూకా హెడ్‌క్వార్టర్‌గా వున్న సుల్తానాబాద్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెడితే అక్కడ కూడా డాక్టరు స్థానికంగా లేని పరిస్థితి ఉంది. నేను డి.ఎం .హెచ్.ఓ. తో మాట్లాడి ఆయనపై ఏమి చర్య తీసుకొంటారని అడిగితే హెచ్.ఆర్.ఎ. కట్‌చేస్తామన్నారు. అంటే ప్రభుత్వ ఉద్యోగులు హెచ్.ఆర్.ఎ. వదలుకోవడానికైనా సిద్ధంగా ఉన్నారు కాని స్థానికంగా వుండడానికి తయారుగా లేరు. అందువల్ల, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో పని చేసే డాక్టర్లు స్థానికంగా ఉండేట్టు ఇప్పటికైనా చర్యలు తీసుకోండి.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాంభద్రయ్యగారు ఇందుకుర్తి హాస్పిటల్‌గురించి అడిగారు. అక్కడ హాస్పిటల్‌ను సాంక్షన్ చేసి బిల్డింగ్ తయారయ్యేలోపల ప్రైవేటు బిల్డింగును తీసుకొని హాస్పిటల్‌ను నడపడం జరుగుతోంది. ఇక ధర్మారావుగారు చెప్పినట్టు హసన్‌పర్తిలో 30 బెడెడ్ హాస్పిటల్‌ను కావలసిన పరికరాలు సమకూర్చి

నిర్వహించడం జరుగుతుంది. ఇక నాగేందర్‌గారు  సి.ఎం . గారు ఎప్పుడు ప్రామిస్ చేసారని అడిగారు.  16 వ విడత జన్మభూమి సందర్భంగా  సి. ఎం . గారు అక్కడికి  వెళ్లినప్పుడు ఎనౌన్స్ వచేయడం జరిగింది.  అక్కడ  పి.హెచ్.సి.  ని సాంక్షన్ చేసి ప్రారంభించడం జరుగుతుంది. ఇక దయాకర్‌రావుగారు  చెప్పినట్టు  ఎం.ఎం .జి.  హాస్పిటల్‌లో  పడకల సంఖ్యను 750  నుంచి వెయ్యికి పెంచడానికి ఆల్‌రెడీ 10 కోట్ల రూపాయలు సాంక్షన్  చేసాము. వారు ఇంకొక  రెండు కోట్ల రూపాయలు  కావాలన్నారు. ఆ డబ్బును కూడా సమకూర్చి దానిని పూర్తి చేయడం జరుగుతుంది.  అదేవిధంగా ఐనవోలు, పర్వతగిరిలలో  బిల్డింగ్స్  గురించి అడిగారు.  ఈనాడు చాలా  చోట్ల బిల్డింగ్స్‌ను  నిర్మించవలసిన అవసరం   ఉంది.    అందుకు ఏం చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను.  కదిరిలోని  ముదిగుప్ప  పి.హెచ్.సి.  అప్‌గ్రేడేషన్ గురించి అడిగారు.  అది పరిశీలిస్తాము. రాజయ్యగారు కందులూరు గురించి చెప్పారు.  అది కూడా పరిశీలిస్తాము.   ఇక ప్రకాశ్‌రెడ్డిగారు, సాంబశివరాజుగారు  సిబ్బంది గురించి అడిగారు.  జిల్లా కలక్టరు అధ్యక్షతనగాని, అక్కడి  జిల్లా వైద్యాధికారి అధ్యక్షతనగాని కమిటీని వేసి కాంట్రాక్ట్ బేసిస్‌పై డాక్టర్లను  తీసుకొమ్మని  చెప్పాము.  దానిని  రెవ్యూ  చేసి  స్టాఫ్‌ను  నియమించమని   చెప్పడం  జరుగుతుంది.   ఇక అచ్చన్నాయుడుగారు అన్ని  పి.హెచ్.సి. లకు భవనాలు నిర్మించాలన్నారు.  వెస్ట్ జర్మనీనుంచి నిధులకోసం ప్రయత్నిస్తున్నాం . అది వస్తే 200  కోట్ల రూపాయలమేరకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు అన్ని  పిహెచ్‌సి లకు భవనాలు సమకూరుస్తామని మనవిచేస్తున్నాను.   జీవన్‌రెడ్డిగారు  డాక్టర్లు హెడ్‌క్వార్టర్లో వుండేట్టు  చూడాలన్నారు.  డాక్టర్స్  నాన్‌స్టేయల్‌కు సంబంధించి జి.ఓ.  ఇష్యూ  చేసాము.  గౌరవ సభ్యులు, మండలాధ్యక్షులు  కూడా  హాస్పిటల్  అడ్వయిజరీ కమిటీలకు  చైర్మన్లుగా ఉన్నారు. మీరు  రెగ్యులర్‌గా  మీటింగ్స్  పెట్టుకొని  ఎక్కడ డాక్టర్లు వుండడంలేదో  తెలియపరిస్తే  చర్య తీసుకొనే వీలు ఉంటుంది. కాబట్టి గౌరవ సభ్యులు దానిమీద దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను.  అదేవిధంగా  బయోమెట్రీ ఏర్పాటుచేసి  డాక్టర్లు హాస్పిటల్స్‌కు టైం ప్రకారం వచ్చేందుకు చర్య తీసుకొంటున్నాం, ఫోను సౌకర్యం కూడా కలుగజేస్తున్నాం .   ప్రతి   పి.హెచ్.సి. లోనూ ఫోను సౌకర్యం కలుగజేస్తున్నాం .   ప్రతి పి.హెచ్.సి. కి వైర్‌లెస్  సెట్ సమకూర్చి మానిటరింగ్  చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నాం . డాక్టర్లు ఖచ్చితంగా  ఉదయం  9 గంటలకు, మధ్యాహ్నం  12 గంటలకు,  మళ్లీ సాయంత్రం  4 గంటలకు వచ్చేవిధంగా బయోమెట్రీ ద్వారా అటెండెన్స్  తీసుకొనేందుకు చర్యలు తీసుకొంటున్నాం . అక్కడ లేని వారికి ఇప్పుడు హెచ్.ఆర్.ఎ. కట్ చేస్తున్నాం . అడ్వయిజరీ  కమిటీవారు  సమావేశాలు ఏర్పాటుచేసి ఇలాంటి విషయాలు  మా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొనడానికి అవకాశం వుంటుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

## విశాఖ తీరప్రాంతంలో చేపల స్టోరేజి ప్లాంటులను నిర్మించుట

ప్రశ్న నెం . 92 (5133)

డా.  కె.  రేవతీపతి(టెక్కలి), శ్రీమతి  హైమవతీ దేవి శోభ(శృంగవరపుకోట), శ్రీ  గద్దె  బాబూరావు(చీపురుపల్లి)  :- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య శాఖా మంత్రిగారు దయచేసి  ఈ  క్రింది సమాచారం  తెలియజేస్తారా?

అ)  విశాఖ కోస్తా తీరంలో  పూర్తి హంగులు గల ప్రభుత్వ స్టోరేజీ ప్లాంట్లు లేనందువలన మత్స్యకారులు  ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు  నష్టపోతున్న మాట వాస్తవమేనా?
ఆ)  ప్రతిరోజూ విశాఖ  ప్రాంతానికి 150 నుంచి 200 టన్నుల చేపలు, రొయ్యలు మొదలైనవి  చేరుతున్న మాట వాస్తవమేనా?
ఇ)   అయితే, విశాఖ కోస్తా ప్రాంతంలో ప్రభుత్వ స్టోరేజి ప్లాంట్లను  నిర్మించడానికై తీసుకొన్న    చర్యలేమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్య శాఖా మంత్రి  (శ్రీ  ఎన్. నరసింహారావు) :**

అ) లేదండీ

ఆ) అవునండీ

ఇ) పట్టిన చేపలలో చాలా వాటిని నేరుగా ఐసులో నిలవచేసి స్థానిక మార్కెట్లలో విక్రయించడం జరుగుతుంది. దీనికి కోల్డ్ స్టోరేజ్ అవసరం లేదు. ప్రస్తుతం విశాఖపట్నంలో 2570 టన్నుల ఒసామర్ధ్యంతో ఉన్న 14 ప్రైవేటు కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్లు , చేపలను పనిలవచేయడానికి, ముఖ్యంగా రొయ్యలను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి కావలసిన అవసరాలు తీర్చుతున్నాయి. మత్స్య పరిశ్రమ రంగానికి కావలసిన అవసరాలను తీర్చడంతోపాటు, నిలవ చేయడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించి వాటిని మెరుగుపరచడం , అంతర్జాతీయ ప్రమాణాలకు కావలసిన పరిశుభ్రమయిన పరిస్థితులను కొనసాగించడం కోసం సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ మంత్రిత్వ శాఖ సహాయంతో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతున్నది.

డా. కె. రేవతీపతి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు అక్కడ ప్రభుత్వ కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుచేయవలసిన అవసరం లేదని చెప్పారు. కాని వాస్తవ పరిస్థితులు పరిశీలిస్తే రోజుకు 150, 200 టన్నుల కెపాసిటీ వరకు చేపలను వేటాడడం జరుగుతోంది . అయితే ప్రైవేటు కోల్డ్ స్టోరేజీలవారు ఎక్స్‌పోర్ట్ చేసే వెరైటీస్‌ను మాత్రమే యాక్సెప్ట్ చేస్తున్నారు కాని అక్కడ వుండే మత్స్యకారులు రొటీన్ వెరైటీస్‌ను తెస్తే యాక్సెప్ట్ చేయడంలేదు, అక్కడి మత్స్యకారులు ఫిష్‌ను వెంటనే అమ్ముకోలేకపోవడం వల్ల, కోల్డ్ స్టోరేజీలలో వాటిని నిలవ ఉంచడానికి ఒప్పుకోకపోవడంవల్ల వారు చాలా నష్టపోయే పరిస్థితి ఉంది, కాబట్టి దీనిపై ప్రత్యేకమైన దృష్టి సారించి కోల్డ్ స్టోరేజిని ఏర్పాటుచేయాలి, ప్రైవేటు కోల్డ్ స్టోరేజీలు అన్ని రకాల చేపలను యాక్సెప్ట్ చేసి మత్స్యకారులకు న్యాయం జరిగేట్టు చూడాలి.

ఉ.9.00

ముఖ్యమంత్రిగారు మత్స్యకారుల కుటుంబాల కొరకు రు . 16 కోట్లతో ఒక ప్రత్యేకమైన పాకేజీని ఎనౌన్సు చేసినందుకు ధన్యవాదాలు . శ్రీకాకుళం జిల్లాలో 3 – 4 వేల జనాభా గల గ్రామాలు – భావనపాడు, ఇలాంటి పెద్ద గ్రామాలు వున్నాయె ఆ గ్రామాలలో మిని కోల్డుస్టోరేజీలను ఏర్పాటు చేసే ఆలోచన వుందా? ఒక ప్రత్యేకమైన సమస్యను ఈ మత్స్యకారులు గ్రామాలలో ఎదుర్కొంటున్నారు . తీర ప్రాంతంలో పెద్ద వ్యాపారస్థులు మెకనైజ్డ్ బోట్స్ వారు నిబంధనలను అతిక్రమించి చేపలు పడుతున్నారు . తీర ప్రాంతం నుంచి 12 కి . మి . లోపల ఎట్టి పరిస్థితిలో కూడా చేపటలు పట్టకూడదని నిబంధన వుంది . కాని తీర ప్రాంతంలో వ్యాపారస్థులు 12 కి . మి . లోపల చేపలను పడుతున్నారు . శ్రీకాకుళం జిల్లాలో 104 గ్రామాలు వున్నాయి . 1 లక్షా 35 వేల మంది మెరైన్ ఫిషరిస్ వున్నారు . వారు సముద్ర సంపద లభ్యం కాకపోవడం వల్ల చాలా ఇబ్బంధి పడుతున్నారు . కోల్డు స్టోరేజీ లేనందువల్ల దళారీల బారిన పడే పరిస్థితి వుంది . కాబట్టి, నిబంధనలను కఠినంగా అమలు చేసే చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ ఎన్ . నర్సింహరావు – అధ్యక్షా, గౌరవసభ్యులు రేవతి పతిగారు మాట్లాడారు . ఫిషర్‌మెన్ ఎవరు అయితే వున్నారో, డైరెక్టుగా దాంట్లో ఐసిఎస్ఆర్ తీసుకువచ్చిన తరువాత ఈ చేపలుగాని మార్కెట్‌లో అమ్మడం జరుగుతుంది . రొయ్యలను కొల్డు స్టోరేజికి పంపడం జరుగుతుంది . కాని, గతంలో ఫిషరిస్ కార్పొరేషన్‌లో వున్న ఒక ప్రత్యేకమైనన కోల్డు స్టోరేజి ప్లాంటును ఏర్పాటు చేస్తే దానిని ఉపయోగించుకోక పాడుకావడం జరిగింది . అందువల్ల అక్కడ ఫిజిబిలిటి కాదు . అయితే ప్రైవేటు వారు ఎంపెడ నుంచి వచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండష్ట్రీ 50 పర్సెంట్ రాయితీతో అక్కడ కోల్డు స్టోరేజి ప్లాంటును ఇవ్వడం జరిగింది . విశాఖపట్నంలో సుమారు 225 టన్నుల కెపాసిటితో 14 ప్రాసెసింగ్ యూనిట్లు వున్నాయి . అక్కడ కోల్డు స్టోరేజీలు అవసరం లేదని తెలియచేయడం జరిగింది . తీర ప్రాంతంలో నెల్లూరులోగాని, వరంగల్లులోగాని ఏర్పాటు చేయడం జరిగింది . ఐస్ ప్లాంట్లు ఉపయోగించుకోలేని పరిస్థితి వుంది . మిషీన్ పాడు అయ్యే పరిస్థితి వుంది .

అక్కడ ప్రత్యేకమైన ఐస్ స్టోరేజి ప్లాంటును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలియచేస్తున్నాను . శ్రీకాకుళం ప్లాంటును గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేయడం జరిగింది . సుమారు రు . 15కోట్ల 78 లక్షలతో ఈ పాకేజీని ఇచ్చారు . సబ్సిడిగాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, అక్కడ కావలసిన ఫిషర్‌మెన్ విలెజెస్‌లో రేట్లుగాని, మార్కెట్ ఫెసిలిటి , లైటింగు, పిల్లలకు స్కూలును ఏర్పాటు చేయడం జరిగింది . రివాల్వింగు ఫండు, బిల్డింగ్సు, అనవేకమైన పథకాలకు రు . 6 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది . దానిలో అక్కడ మూడు ఐస్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చాయి . కాని దానిని ఆలోచించవలసిన అవసరం వుంది . ఎందుకంటె, అక్కడ వున్న పరిస్థితులను తీసుకుని, ఫిష్‌ను నిల్వ పెట్టుకునే పరిస్థితి లేదు . అమ్మడం జరుగుతున్నది . దాని వల్ల అనవసరమని ఉద్దేశ్యంగా వుంది . మెకనైజ్డ్ బోట్సుకు మధ్య డిస్‌ప్యూట్స్ చాలా కాలం నుంచి వుంది . శ్రీకాకుళం జిల్లాలోనే కాదు అన్ని తీర ప్రాంతాలలో ఈ డిస్‌ప్యూట్స్ ఉన్నాయి . ఎంఎఫ్ ఆర్ ఏక్టు వుంది . వారి పరిదిలో వుండడానికి రెండు పెట్రోలింగు బోట్లను ఏర్పాటు చేసి డిస్‌ప్యూట్‌ను సరిచేసే విధానాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది .

శ్రీమతి హైమవతి దేవి, శోభా – అధ్యక్షా, విశాఖపట్నంలో ఎక్కువ మంది మత్స్యకారులు చేపలు పట్టడం జరుగుతున్నది . చేపలు పట్టడం వారి జీవనాధారంగా వుంది . ఇప్పుడు మినిస్టరు గారు ఇచ్చిన ఆన్సర్‌లో గవర్నమెంటు కోల్డు స్టోరేజీ ప్లాంటును పెడితే దానిని ఉపయోగించుకోవడం లేదని చెప్పారు . ఇంతకు ముందు చెప్పినట్లుగా ప్రైవేటు కోల్డు స్టోరేజి వల్ల ఎక్సుపోర్టు సంస్థల నుంచి కొన్ని ఐటెమ్స్ మాత్రమే తీసుకోవడం జరుగుతుంది .ఇంతకు ముందు అక్కడ వున్న మత్స్య సంఘాలు సుమారు వెయ్యి టన్నుల కెపాసిటి కలిగిన స్టోరేజి నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మాట వాస్తవమా? అయితే ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి – అధ్యక్షా, నమస్కారం – ప్రింప్స్ ప్రాన్స్, టైగర్ ప్రాన్స్‌గాని దాదాపు 30 టన్నుల నుంచి 60 టన్నుల వరకు రోజూ మార్కెట్ వుంటుంది . టైగర్ ప్రాన్స్‌కు కూడా 60 నుంచి 80 టన్నుల వరకు వుంటుంది . కాని అక్కడ ప్రాసెస్ ప్లాంటుగాని, స్టోరేజి ప్లాంటుగాని, ఐస్‌ప్లాంటు గాని ఏమీ లేదు . చెన్నై లో ఇచ్చిన ధరకు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది . ఎంపిడిఏ ద్వారా , సెంట్రల్ గవర్నమెంటు స్కీము ద్వారా ఐస్ ప్లాంటు నెల్లూరులో పెట్టే అవకాశం వుందా? ఇవి లేనప్పుడు మార్కెట్‌లో రొయ్యలకు సరైన ధర లేక రైతులు ఇబ్బంధి పడే పరిస్థితి వుంది . పెట్టినా వాడుకోవడం లేదని మంత్రిగారు అన్నారు . మాదగ్గర పెట్టలేదు . ప్రైవేటు ప్లాంట్లను వాడుతున్నారు . రైతులు నష్టపోతున్నారు .

శ్రీ కె . అచ్చన్నాయుడు – అధ్యక్షా, మత్స్యకారులు వారు పట్టిన చేపటలను, మత్స్య సంపదను నిలువ చేసుకోవడానికి అవకాశం లేక దళారీల బారిన పడి చాలా ఇబ్బంధులు పడుతున్నారు . వాస్తవ పరిస్థితులను చూస్తున్నాము . కాబట్టి, శ్రీకాకుళం జిల్లాలో రు . 15 కోట్లతో ప్రాజెక్టు వచ్చింది . ముఖ్యమంత్రిగారు దానిని ప్రారంభించడం జరిగింది . ఆ రోజు ముఖ్యమంత్రిగారిని కూడా అడిగారు . మీకు వచ్చిన ప్రాజెక్టులో కనీసం, 3–4 వేలు పెట్టుకోవడానికి అ్వవకాశం వుందని ఆలోచించారు . జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపించారు . జిల్లాలో ప్రధానంగా ఎక్కువ మత్స్యకారుల జనాభా వున్న గ్రామాలలో ఇప్పించడానికి ఏర్పాట్లు చేయాలి . వెంటనే ఆ ప్రతిపాదనలను అంగీకరించి కనీసం ఆ ప్రాజెక్టు లో అయినా సరె నాలుగు కోల్డు స్టోరేజీలను ఏర్పాటు చేసి, మత్స్యకారులను దళారుల బారి నుండి రక్షించాలి . రేట్లు బాగా వచ్చి అమ్ముకునే అవకాశం వుంటుంది . ఈరోజు కార్గో బస్సులు లేకపోవడం వల్ల వారు ఇబ్బంధి పడుతున్నారు . ఆర్‌టిసి వారిని అడిగితే పెట్టిన పరిస్థితి లేదు . డిపార్టుమెంటు నుంచి అయినా సరె ఏర్పాటు చేయాలి . కనీసం వారు పట్టుకున్న చేపలు ఒకరిద్దరి నుంచి అయినా తరలించి చేయాలంటె కష్టంగా వుంది . కాబట్టి కార్గో బస్సులను పెట్టి మత్స్య కారుల సోదరులకు మంచి అవకాశం వుంటుంది . ఆ ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను .

డా. కె. రేవతి పతి –గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పుతూ, కోల్డు స్టోరేజీని ఉపయోగించుకోవడం లేదని చెప్పారు . అది వాస్తవ ం కాదు . తీర ప్రాంతం నుంచి వెళ్లాలంటె, కలింగ పట్నం నుంచి భావనపాడు వెళ్లలేము . పలాస వెళ్లాలి అంటె, 15 కి . మీ . వుంటుంది . సైకిల్ మీద వెళ్లాలి . బస్సు సదుపాయం లేదు . చాలా కష్టమైన పరిస్థితి వుంది . వాస్తవాలను పరిశీలించి ఒకటి రెండు కోల్డు సొరేజీలను స్టార్టు చేయాలి . వారి ప్రాంతంలో వారి వారి ఏర్పాటు చేసుకుంటున్నారు . మిని కొల్డు స్టోరేజి ప్లాంట్లను ఎక్స్‌పిరిమెంటల్ బేసిస్ మీద అయినా స్టార్టు చేయాలని కోరుతున్నాను .
ఉ. 9.10

శ్రీ ఎన్. నరసింహా రావుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు హైమవతీదేవి గారు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్నటువంటి మత్స్యకారుల గురించి చెప్పారు. 96,400 మంది మత్స్యకారులు అక్కడ ఉన్నారు. అక్కడ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీలున్నాయి. వారు కనుక ముందుకు వస్తే, సబ్సిడీతో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్ ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వివేకానంద రెడ్డిగారు నెల్లూరులో స్టోరేజ్ ప్లాంట్ అవసరం గురించి చెప్పారు. సుమారు అక్కడ 700 టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితిని గౌరవ సభ్యులు అర్థం చేసుకోవడంలో కొంత ఇబ్బంది పడుతున్నారని అనిపిస్తోంది. అక్కడ గల పరిస్థితిలో రైతులు కానీ బోట్స్ గల వారు కానీ ఎవరికి వారు దళారుల వద్ద అడ్వాన్స్ తీసుకోవడం వల్ల బోట్స్‌లో కానీ ట్యాంకులలో కానీ సరుకు పెట్టేటప్పుడే వారు వచ్చి కూర్చోవడం వల్ల ఇచ్చేస్తున్నారు తప్ప తమ సరుకు మనం ఇచ్చిన కోల్డ్ స్టోరేజ్‌లలో దాచుకుని రేటు వచ్చినప్పుడు అమ్ముకునే పరిస్థితిలో రైతులు లేరు. వారిని మోటివేట్ చేసి, స్వయంగా పెట్టుబడి పెట్టుకోవడం కానీ బ్యాంకుల ద్వారా కానీ లోన్ తీసుకుని దాచుకునేలా పరిస్థితి ఉండాలి. అప్పుడు తప్పకుండా స్టోరేజ్‌కు ఏర్పాటు చేస్తాము. కానీ ప్రైవేట్ వ్యక్తులను కూడా ఈ లోగా ప్రోత్సహిస్తాము. కావలిలో 9 టన్నుల కెపాసిటీతోఐస్ ప్లాంట్, 15 టన్నులతో కోల్డ్ స్టోరేజ్ ప్లాంట్ ఉపయోగం లేకుండా ఉన్నాయి. వాటిని ఎవరూ వాడడం లేదు. ప్రభుత్వమే నిర్వహించాలంటే కష్టం. అచ్చన్నాయుడు గారు శ్రీకాకుళంలో కోల్డ్‌స్టోరేజ్ గురించి అడిగారు. అక్కడ సహకార సంఘాల వారు ముందుకు వస్తే తప్పకుండా వారికి సబ్సిడీ ఇస్తాము. స్థానికంగా ఉండి, మెయిన్‌టెయిన్ చేసుకోవాలి తప్ప ప్రభుత్వాధికారులు చెయ్యాలంటే కష్టం. ఈ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. మత్స్య సంపదను కాపాడాలి, సముద్ర పంటను బయట మార్కెట్‌కు తెచ్చేలోగానే 30 నుండి 40 శాతం వరకూ స్పాయిల్ అవుతోంది. దానిని దృష్టిలో పెట్టుకుని జెట్టిల ఏర్పాటు కానీ ఇన్‌స్యులేటెడ్ వెహికిల్స్ ద్వారా కానీ కోల్డ్ స్టోరేజ్‌కు తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. దానికి రు. 10 కోట్లు ముఖ్యమంత్రిగారు ఎన్.సి.డి.సి ద్వారా తెచ్చి శ్రీకాకుళం జిల్లాలో రు. 2 కోట్లు ఇన్‌స్యులేటెడ్ వెహికిల్స్‌కు కానీ బోట్స్‌కు కానీ ఇవ్వడం అదే రకంగా సముద్రంలోకి వెళ్లి వేట తీసుకురావడానికి విశాఖపట్నంలోరు. 1 కోటి సబ్సిడీ ఇవ్వడం కూడా జరిగింది.అవసరమయిన చోట ప్రైవేటు వ్యక్తులు వస్తే, ఈకోల్డ్ స్టోరేజ్ ప్లాంట్స్, ఐస్ ప్లాంట్స్ పెట్టుకోడానికి ప్రభుత్వం సహకరిస్తుంది.

## ములుగు నియోజకవర్గంలోని నరసాపూర్ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయ పదవుల భర్తీ

ప్రశ్న నెం. 93 (4542-కె)

శ్రీ పి. వీరయ్య (ములుగు)- గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నర్సాపూర్ గ్రామ పాఠశాలలో 132 మంది విద్యార్థులు, ఒకే ఒక ఉపాధ్యాయుడు వున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పదవులను డి.ఎస్.సి ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులతో భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఆ ఖాళీ పదవులను ఎప్పుడు భర్తీ చేస్తారు?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి తరఫున భారీ నీటిపారుదల శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

అ) ప్రస్తుతం ఆ పాఠశాలలో 102 మంది విద్యార్థులున్నారు. నర్సాపూర్ గ్రామ పాఠశాలలో గత సంవత్సర కాలం నుండి ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యావాలంటీర్లు పని చేస్తున్నారు.
ఆ) నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఖాళీ పదవి ఏదీ లేదు.
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. వీరయ్యః అధ్యక్షా, ములుగు నియోజక వర్గం పూర్తిగా గిరిజన ప్రాంతం. అక్కడ నర్సాపూర్ పాఠశాలలో 102 మంది విద్యార్థులున్నారు. అయితే ఒకే టీచర్, ఇద్దరు విద్యావాలంటీర్స్‌ను పెట్టారు. ఇదే శాసన సభలో గౌరవ మంత్రిగారు నియోజక వర్గంలో గల మొత్తం పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకూ ఒకే టీచర్ ఉండడం వల్ల ఇబ్బందిగా ఉంది. 102 మందికి 5గురు టీచర్స్ ఉండవలసినది ఒకరే ఉన్నారు. ఇద్దరు విద్యావాలంటీర్స్ మాత్రమే ఉన్నారు. శాసన సభలో మన ముఖ్యమంత్రిగారు చాలా దూరదృష్టితో ఆలోచించి చక్కని సందేశం ఇచ్చారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటి వరకూ ఖాళీలు ఉండడం వల్ల విద్యాపరంగా గిరిజనులు ఏ రకంగా ముందుకు వస్తారో అనేది ఆలోచించాలి. వెనుకబడిన, పేద విద్యార్థులను అభివృద్ధిలోకి తీసుకురావడానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకునే బాధ్యత ఉంది. కానీ ఇప్పటి వరకూ అటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల గాలా ఖాళీలు ఉండడం వల్ల ఇబ్బందిగా ఉంది. 20ః1 ప్రకారం విద్యార్థులు, టీచర్స్ ఉండాలి. ఈ ప్రకారం 5గురు టీచర్స్ కావాలి. ఈ డి.ఎస్.సిలో అయినా ఖాళీలు భర్తీ చెయ్యడానికి హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః ములుగు నియోజక వర్గం వెనుకబడిన గిరిజన ప్రాంతం. అక్కడ విద్యావకాశాలను మెరుగుపరచవలసి ఉంది. డి.ఎస్.సి 01లో వరంగల్‌లో ఎక్కువ ఖాళీలను భర్తీ చేశాము. ములుగు నియోజక వర్గంలోని నర్సాపూర్ పాఠశాలను 2001లో బైఫర్కేట్ చేశారు. హైస్కూలు, ప్రైమరీగా చేశారు. ప్రస్తుతం ప్రైమరీ స్కూల్‌లో ఒకే టీచర్ ఉన్నారు. ఒ.బి.బి నార్మ్స్ ప్రకారం ఇద్దరు టీచర్స్ ఉండాలి. ఎలొకేషన్‌లో పొరపాటు జరిగి ఉండవచ్చు.తప్పకుండా డి.ఎస్.సి 2001లో సర్‌ప్లస్ పోస్టుల నుంచయినా సరే షిఫ్ట్ చేసి, నర్సాపూర్ పాఠశాలకు ఇంకో ఇద్దరు టీచర్స్‌ను ఇస్తాము.

శ్రీ పి. వీరయ్యః అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతాలలో విద్యా ప్రమాణాలను పెంచవలసిన బాధ్యత మన మీద ఉంది. తప్పకుండా తీసుకోవాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీలన్నీ ఫిలప్ చేశామన్నారు. నేను కాదని అనడం లేదు. అయినప్పటికీ కూడా ఏటూరునాగారంలో 40, మన్న పేటలో 22 పోస్టులు– ఈ రకంగా ఖాళీలున్నాయి. ఈ డి.ఎస్.సిలోనయినా మారుమూల ప్రాంతాలలో టీచర్ పోస్టులన్నీ భర్తీ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(శాయంపేట)ః ప్రతి సంవత్సరము కొన్ని స్కూల్స్‌కు అకామ్‌డేషన్ ప్రొవైడ్ చేస్తామని, స్టాఫ్ ఇస్తామని,అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. లాస్ట్‌ఇయర్ కొన్నిటిని అప్‌గ్రేడ్ చేశారు. కావలసిన పోస్టులు శాంక్షన్ చేశారు. గ్రామస్థుల ప్రోద్బలంతో డబ్బు కట్టి, అప్‌గ్రేడ్ చేసిన వాటిలో పోస్టులను శాంక్షన్ చెయ్యకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది. లాస్ట్ టైం కూడా అడిగాము. భర్తీ చేస్తామన్నారు. ఎప్పటిలోగా చేస్తారు? విద్య సకాలంలో అందడానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి ఒక రకమైన కోల్డ్‌వార్ జరుగుతోంది. ప్రైవేట్ యాజమాన్యం ముందు ప్రభుత్వ పాఠశాలలు ఉండలేని పరిస్థితి ఉంది. వాటిలో ఎయిడెడ్ పాఠశాలలలో రాష్ట్ర వ్యాప్తంగా 2000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంగ్లీష్, సైన్స్, సోషల్ స్టడీస్‌కు సంవత్సరాల తరబడి పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. శాంక్షన్ అయిన వాటికి కూడా ఫైనాన్స్ క్లియరెన్స్ కావాలంటున్నారు. రిటైర్ అయిన పోస్టులకు కూడా ఫై నాన్స్ క్లియరెన్స్ కావాలంటున్నారు. ఏదో ఒక నిర్దిష్టమైన పద్ధతిలోపోస్టులు క్లియర్ చెయ్యవలసిన అవసరం ఉంది. 5, 6 సంవత్సరాల నుంచీ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి.దీని వల్ల విద్యార్థుల చదువుకునే అవకాశం లేక వారి చదువు క్షీణించే పరిస్థితి ఉంది. ఎయిడెడ్ పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడుతున్నది. వెంటనే టైంబౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం వాటిని ఫిలప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: ఏజెన్సీ ప్రాంతాలలో గల ప్రాథమిక స్కూల్స్ కానీ హైస్కూల్స్‌లో కానీ లెక్కలు, ఇంగ్లీష్ టీచర్స్ లేరని అంటున్నారు. ఈ డి.ఎస్.సిలోనయినా వాటిని ఫిలప్ చెయ్యాలని కోరుతున్నాను. గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాలలో విద్యాప్రమాణాలు వెనుకబడి ఉన్నాయి. ఇంగ్లీష్, లెక్కలు, సైన్స్ హైస్కూల్స్‌లో కీలకమైన సబ్జెక్ట్స్. వాటిని వెంటనే ఫిలప్ చెయ్యాలి.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి(సిర్‌పూర్): మేడమ్ స్పీకర్, 7వ తరగతి తరువాత స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చెయ్యడానికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ కానీ డైరెక్టర్ కానీ పర్మిషన్ ఇస్తారు. అట్లా కాకుండా జిల్లాలోని డి.ఇ.వొ స్థాయిలో పర్మిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఎందుకంటే చాలా స్కూల్స్ ఉన్నాయి. నేను చూశాను. సంవత్సరాలు గడచినా వాటికి పర్మిషన్ రావడానికి డిలే జరుగుతోంది. కనుక డి.ఇ.వొకు అధికారం ఇస్తారా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు వీరయ్యగారు అడిగారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలన్నారు. డి.ఎస్.సి 2002లో ఏజెన్సీ ప్రాంతంలోని పోస్టులను నింపడానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాము. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చాము. ఈ సారి వరంగల్ జిల్లాలోని ములుగులో ఖాళీలు భర్తీ చెయ్యడానికి ప్రాధాన్యతనిస్తాము. నర్సాపూర్‌కు సంబంధించి అడిగారు. అప్‌గ్రేడ్ చేసిన వాటి విషయంలో ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవలసి ఉంది. గత సంవత్సరం అప్‌గ్రేడ్ చేసిన వాటికి టీచర్స్‌ను రిక్రూట్ చేశాము. అంతకు ముందు చేసిన వాటికి చెయ్యలేదు. ఆ డేటాను కలెక్ట్ చేస్తున్నాము. దాని మీద ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవాలి. ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఖాళీలకు సంబంధించి నియామకాల మీద వివిధ రిప్రజంటేషన్స్, కంప్లయింట్స్, వయొలేషన్ ఆఫ్ రిక్రూట్‌మెంట్ రూల్స్ ఉన్నాయి అని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీనిపై సమగ్ర నిర్ణయం తీసుకోవాలి. పాలసీ నిర్ణయం తీసుకోవాలి. అప్‌గ్రెడేషన్‌కు జిల్లా స్థాయిలో అధికారం ఇవ్వాలని రాజ్యలక్ష్మిగారు కోరారు. దానిని తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: 5 సంవత్సరాల నుంచీ ఖాళీగా ఉన్నాయి. టైం చెప్పమనండి.
ఉ. 9.20

### ఖమ్మం జిల్లా, చిలుకూరువద్ద వంతెన నిర్మాణం

ప్రశ్న నెం.94 ( 4536-డబ్ల్యు)

శ్రీ కొండబాల కోటేశ్వర రావు (మధిర)- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఖమ్మం జిల్లాలోని చిలుకూరు (కొడాలి) వద్ద వంతెన నిర్మించాలనే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వద్ద ఉందా?
ఆ) ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది?
ఇ) ఆ వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ తుమ్మల నాగేశ్వర రావు)**

అ) అవునండీ
ఆ) (ఇ) ఈ పనిని చేపట్టేందుకు ప్రతిపాదనను నాబార్డ్‌కు పంపడమయింది. వారి నుండి ఆమోదం అందిన పిమ్మట ఈ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః అధ్యక్షా, ఈ ప్రాజెక్ట్ చాలా అవసరమయింది. ఖమ్మం-కృష్ణా జిల్లాకు అనుసంధానంగా ఉంది. సత్వరమే దీనిని నిర్మించవలసిన అవసరం ఉంది. నా నియోజక వర్గం ప్రక్కన గల నందిగామ వద్ద నేషనల్ హైవే కంచికచెర్ల వద్దఈ రోడ్‌కి కనెక్షన్ ఉంది. నేషనల్ హైవేకి కనెక్షన్ ఇచ్చే ప్రాజెక్ట్ కనుక సత్వరమే చర్యలు తీసుకుని పూర్తి చెయ్యాలి. దీనిపై వెంటనే చర్య తీసుకుని నాబార్డ్‌కు పంపినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు. వెంటనే కార్యక్రమం అమలు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ)ః కృష్ణా జిల్లాలో కోడెల పుణ్యక్షేత్రం వద్ద ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి గాను నాబార్డ్‌కు పంపినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. హైలెవెల్ కాజ్‌వే ట్రాన్స్‌పోర్ట్ కోసమే కాకుండా వేలాది క్యూసెక్కుల నీరు కట్లేరు, వైరా ద్వారా కృష్ణా నదిలోకి వచ్చి, సముద్రంలో కలసి, వృధాగా పోతున్నది. కనుక కాజ్‌వేకు చెక్‌డ్యామ్ కూడా కట్టడానికి తగినట్లుగా మంత్రిగారు డిజైన్‌ను నాబార్డ్‌కు పంపి,తెప్పించి, అమలు చేయించినట్లయితే బీర్లుపాడు మండలంలో రైతాంగానికి ఇర్రిగేషన్‌కు నీరు ఉపయోగించే విధంగా ఉంటుంది కనుక ఆ రకంగా చెయ్యాలి. ఖమ్మం జిల్లాలో చిలుకూరు, ఖమ్మంపాడు, దెందులూరు, మధిర, శ్రీరాంనగర్‌లలోను, నా నియోజక వర్గంలో పల్లెంపల్లి, బి. అన్నవరం, కొందాలపల్లి గ్రామాలకు అనుసంధానంగా దీనిని ఎంత కాలంలోగా పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః రెండు జిల్లాలను కలిపి వంతెన నిర్మించడానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి, నాబార్డ్‌కు ప్రపోజ్ చేశాము. ఇదే సీజన్‌లో ప్రారంభించి, వచ్చే సంవత్సరానికి పని పూర్తి చేస్తాము. ఉమామహేశ్వర రావుగారు అడిగారు. ప్రాజెక్ట్ కమ్ చెక్‌డ్యామ్‌కు డిజైన్ చెయ్యాలన్నారు. డిపార్ట్‌మెంట్‌ను ఆ రకంగా డిజైన్ చెయ్యాలని చెప్పాము. ఈ రాష్ట్రంలో నిర్మాణం జరిగే అన్ని ప్రాజెక్టులకు కూడా చెక్‌డ్యామ్ వచ్చేట్లు డిజైన్ చెయ్యడానికి చూస్తాము. ఆర్ అండ్ బి ద్వారా తప్పకుండా తీసుకుంటాము.

## విక్టరీ ప్లే గ్రౌండులో స్టేడియం నిర్మాణం

ప్రశ్న నెం. 95 (4551-ఎక్స్)

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్), శ్రీ ఎం. ధర్మారావు, డా. కె. హరిబాబు(విశాఖపట్నం) - గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) విక్టోరీ ప్లేగ్రౌండ్ వద్ద స్టేడియంను నిర్మించడానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రు. 2.00 కోట్లు మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) హైదరాబాదులో రాబోయే జాతీయ క్రీడలు నాటికి అది సిద్ధంగా వుండగలదన్న విషయం వాస్తవమేనా?

ఇ) ఆ పనిని ఇంకా ప్రారంభించని విషయం కూడా వాస్తవమేనా?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూక్)**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) అవునండీ. టెండర్లు అందాయి. త్వరలో నిర్మాణ పనిని చేపట్టడమవుతుంది.

ఉ.9.30

శ్రీ యన్.యం .డి. ఫారూఖ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు మాట్లాడుతూ రు. 40 లక్షలు ఖర్చు చేస్తారా, రు. 1 కోటి 70 లక్షలు ఖర్చు చేస్తారా అని అడిగారు. ''ఔనండీ'' అని జవాబు చెప్పడం జరిగింది. వర్క్స్ నవంబర్ లోపల కంప్లీట్ చేస్తామని, జాతీయ క్రీడోత్సవాలు నవంబర్ 15 నుండి 20వ తారీకు దాకా జరుగుతున్నాయని, అందువల్ల నవంబర్ లోపల స్టేడియమ్స్ కంప్లీట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. జాప్యానికి కారణం ఇప్పుడు కౌన్సిల్ వచ్చింది కనుక స్టాండింగ్ కౌన్సిల్ నుండి అప్రూవల్ తీసుకోవలసి రావడం వల్ల వన్స్ ఎగైన్ ఆమోదం తీసుకోవలసిన అవసరం వుంది కనుక, ఆగస్ట్ మూడవ తేదీ నాడు కౌన్సిల్ ఆమోదం పొందిన తరువాత టెండర్స్ ప్రాసెస్ కంప్లీట్ అయింది కాబట్టి నవంబర్ లోపల కంప్లీట్ చేయడం జరుగుతుంది. తదుపరి శాప్ వారికి హ్యాండ్‌వోవర్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, టెండర్స్ పిలిచినప్పుడు పక్క పక్కన వర్క్స్ వున్నట్లయితే గ్రూప్ టెండర్స్ పిలుస్తారు. హైదరాబాదు సిటీలో వున్నటువంటి వాటిని, వేరు వేరు డిస్ట్రిక్ట్స్‌లో వున్న వేరేవేరే వాటిని గ్రూప్స్ చేసి టెండర్స్ పిలవవలసిన అవసరం ఏమిటి? గ్రూప్స్ యిచ్చిన వాటితో వీరు కుమ్మక్కయినారు. ఇద్దరు ముగ్గురే ఒక దానిలో ఒకరు, మరొక దానిలో మరొకరి పేరుతో గ్రూప్‌గా టెండర్స్ వేసిన మాట వాస్తవం కాదా? మూడు నెలల్లో కంప్లీట్ చేస్తామని అంటారు. ఇంత పెద్ద ఎమవుంట్‌కు సంబంధించిన పని యింకా ప్రారంభమే కాలేదు. మూడు నెలల్లో ఎట్లా పూర్తి చేస్తారు? ఇది ఒక పెద్ద శ్కాండల్. దీనికి సంబంధించి హౌస్ కమిటీ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయి. మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇలాంటివి చాలా

జరుగుతున్నాయి. మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకొని ఇందులోని అవకతవకలను బయటకు తీయాలని కోరుతున్నాను. ఆలశ్యానికి బాధ్యులు ఎవరు? ఈ రకంగా టెండర్స్‌ను గ్రూప్ చేయడానికి కారణం ఏమిటి?

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, మంత్రిగారు అన్ని ప్రశ్నలకు ''ఔను'' అని సమాధానం చెప్పారు. ఈమధ్య కాలంలో హైదరాబాదు సిటీలో , మరొక 13 నియోజకవర్గాలలో సుమారు రు. 300 కోట్లతో ఇండోర్ స్టేడియమ్స్, ఇతర స్టేడియమ్స్ కడతామని సీతారాం గారి చైర్మన్‌షిప్‌లో జరిగిన మీటింగ్‌లో చెప్పడం జరిగింది. అందుకోసం రు. 300 కో ట్లు శాంక్షన్ చేస్తున్నామని, జాతీయ క్రీడలు జరగనున్నందున వర్క్స్‌కు సంబంధించి టెండర్స్ కాల్‌ఫర్ చేస్తున్నామని చెప్పారు. రు. 2 కోట్లతో విక్టరీ ప్లేగ్రౌండ్ నిర్మాణ కార్యక్రమం చేస్తున్నట్లుగా చెప్పారు. ఇన్ని కోట్ల రూపాయల విలువైన వర్క్స్ కోసం టెండర్స్ పిలుస్తున్నారు. జాతీయ క్రీడలు ప్రారంభం అయ్యే లోపల వర్క్స్ ఎలా పూర్తవుతాయి? కాంగ్రెస్ పార్టీ తరఫున కేటగారికల్‌గా డిమాండ్ చేస్తున్నాను. తప్పకుండా హౌస్ కమిటీ వేయండి. హౌస్ కమిటీ ద్వారా అవకతవకలు బయటకు వస్తాయి. లాల్ బహదూర్ స్టేడియంలో కట్టిన టెన్నిస్ కోర్ట్ వల్ల యిప్పటికే చాలా యిబ్బందులు కలుగుతున్నాయి. కోట్లాది రూపాయల దుర్వినియోగం జరుగుతోందని సీతారాం గారు మినిష్టర్‌గా వున్నప్పుడు వారికి రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. టెన్నిస్ కోర్ట్ కట్టించారు. తమ ద్వారా కోరేది ఏమంటే, టెన్నిస్ కోర్ట్ కట్టడంలో కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది. అందువల్ల హౌస్ కమిటీ వేయండి. హైదరాబాదు సిటీలో మరియు 13 నియోజకవర్గాలలో కట్టబోతున్న స్టేడియమ్స్‌కు సంబంధించి చాలా పెద్ద కుంభకోణం వుంది. మేము కాంగ్రెస్ పార్టీ తరఫున హౌస్ కమిటీని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్: అధ్యక్షా, మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. స్టాండింగ్ కమిటీ అప్రూవల్ కావాలని అన్నారు. జనరల్ బాడీ అప్రూవల్ కావాలని అన్నారు. ఏప్రిల్ 9వ తేదీ నాడు స్టాండింగ్ కమిటీ అప్రూవల్ అయింది. మే 5వ తేదీ నాడు జనరల్ బాడీ అప్రూవల్ అయింది. ఇలా సమాధానం చెబితే ఎలా?

శ్రీ యన్.యం . డి. ఫారూఖ్: అధ్యక్షా, గౌరవసభ్యులు అర్థం చేసుకోవడంలో పొరబాటు జరిగింది. స్టాండింగ్ కమిటీ అప్రూవల్ అయిపోయింది. కౌన్సిల్ ఒకసారి అప్రూవల్ యిచ్చింది. కానీ మునిసిపల్ యాక్ట్ ప్రకారం మరలా కౌన్సిల్‌కు పోవలసిన అవసరం వుంది. ఆగస్ట్ 3వ తేదీనాడు జరగబోయే కౌన్సిల్ సమావేశంలో అప్రూవల్ తీసుకోవడం జరుగుతుందని చెప్పాము. రు. 300 కోట్ల గురించి నాగేందర్ గారు చెప్పారు. అది శాప్‌కు సంబంధించిందేమో కాని రు. 17 కోట్లను యంసిహెచ్ 23 గ్రౌండ్స్‌కు ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఆల్‌రెడీ టెండర్స్ వేశారు. నవంబర్‌లో జాతీయ క్రీడోత్సవాలు జరగబోతున్నాయి. దీని మీద ఎంక్వయిరీ వేస్తే ఇంకా డిలే అవుతుంది. ఇప్పటికే డిలే అయిందని గౌరవసభ్యులు చెబుతున్నారు. మరలా హౌస్ కమిటీ వేస్తే , జాతీయ క్రీడోత్సవాలే లేకుండా పోతాయి. ఈ కార్యక్రమాలు జరగడానికి సహకరించవలసిందిగా తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. టెండర్స్‌లో ఏమీ అవకతవకలు జరగలేదు అధ్యక్షా.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వీరు నవంబర్ లోపల తయారు చేసేది లేదు. ఈ పైసలన్నీ మూసీలో పోసినట్లే అవుతోంది. ఇది గ్రూప్ చేయడానికి కారణం ఏమిటి? పెద్ద కంపెనీలయితే త్వరగా పూర్తి చేస్తాయనేది వుంది. ఆ రకమైన కారణం యిక్కడ కనిపించడం లేదు. అధ్యక్షా, మూడు నెలల కాలంలో ఎలా పూర్తి చేస్తారు? వీరి దగ్గర దానికి సంబంధించిన ప్లాన్ వుందా? వీరు ప్లాన్ ప్రకారం ముందుకు పోలేదు. రెండుసార్లు జనరల్ బాడీ అప్రూవల్ అయింది. ఇవన్నీ ఏమీ లేకుండానే డైరెక్ట్‌గా ముందుగా ఆర్డర్ యిచ్చి పనులు చేయించిన సందర్భాలు కూడా అనేకం వున్నాయి. ఇక్కడ ఎందుకు డిలే చేస్తున్నారు? నవంబర్ లోపల ఇది పూర్తి కాదు. ఇది పూర్తవుతుందని మంత్రిగారు చెప్పడం కేవలం సభను తప్పు దారి పట్టించడమే అవుతుంది. ఇందులో కుంభకోణం జరిగినందున, హౌస్ కమిటీ వేస్తేనే నిజానిజాలు బయటకు వస్తాయి. అందువల్ల హౌస్ కమిటీ వేయండి. ఇందువల్ల ఆలశ్యం కాదు. డైరెక్ట్‌గా వర్క్స్ వేరే వారికి యిచ్చి చేయించవచ్చు.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, It is very unfortunate. మంత్రిగారి జవాబు పట్ల మా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాము. ఇందులో చాలా పెద్ద కుంభకోణం జరిగింది. ఎందుకు చెబుతున్నానంటే నవంబర్ లోపల యిన్ని కోట్ల రూపాయల వర్క్స్ జరుగుతాయా? చెప్పండి. బిల్డింగ్స్ ఇంత త్వరగా నిర్మాణం చేసే అవకాశం ఎక్కడ వుంది? మనకు అంత పెద్ద యిన్‌ఫ్రాస్ట్రక్చర్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఎక్కడ వుంది? స్పోర్ట్స్ కమ్యూనిటీ మీద మాకున్న యింటరెస్ట్ వల్ల హౌస్ కమిటీ వేయవలసిందిగా అడుగుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ మెన్ అండ్ విమెన్‌ను చేస్తామని చెప్పడం జరుగుతోంది. అవాస్తవాలను హౌస్‌లో చెబితే ఎలా?

శ్రీ యన్.యం . డి. ఫారూఖ్: అధ్యక్షా, 23 గ్రౌండ్స్‌కు గాను విక్టరీ ప్లేగ్రౌండ్‌లో మాత్రమే యిన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టవలసిన అవసరం వుంది. మిగతా గ్రౌండ్స్‌లో సాయిల్ టెస్టింగ్ మొదలైనవి చేయవలసిన అవసరం వుంది. సరిగా లేదు. జాతీయ క్రీడోత్సవాలు నవంబర్‌లో వున్నందున, నవంబర్ లోపల వర్క్స్ కంప్లీట్ చేయవలసిన అవసరం వున్నది. గత నవంబర్‌లో దీనికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వడం జరిగింది. జనవరిలో ఎన్నికలు వచ్చాయి. లోకల్ బాడీస్ ఎన్నికలు వచ్చిన తరువాత , అప్రూవల్ తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి వచ్చింది. స్టాండింగ్ కౌన్సిల్ అప్రూవల్ తీసుకున్నాము. మరలా కౌన్సిల్ జనరల్ బాడీ మీటింగ్ ఆగస్ట్ 3వ తేదీనాడు వుంది కాబట్టి ఆగస్ట్ మూడవ తేదీ నాడు అప్రూవల్ తీసుకోవడం జరుగుతుంది. నవంబర్ లోపల వర్క్స్ కంప్లీట్ చేయడం జరుగుతుంది. కాంట్రాక్టర్స్ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్: ప్రొటెస్ట్ తెలుపుతున్నాము మేడమ్ స్పీకర్. అవకతవకలు జరిగినందున హౌస్ కమిటీ వేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. హౌస్ కమిటీ వేయడానికి భయం ఎందుకు? మీరు కుంభకోణంలో యిన్‌వాల్వ్ అయినారని చెప్పలేదే? కొంతమంది కాంట్రాక్టర్స్ పెద్ద ఎత్తున కుంభకోణం చేస్తున్నారు. హైదరాబాదు సిటీలో జరగబోతున్న జాతీయ క్రీడోత్సవాలను దృష్టిలో వుంచుకొని ఎంతో మంది క్రీడాకారులను, క్రీడాకారిణులను ప్రోత్సహించవలసిన ఈ తరుణంలో కుంభకోణం జరుగుతూ వుంటే, చూస్తూ కళ్లు మూసుకోవడం ఎందుకు? హౌస్ కమిటీ వేయవలసిందిగా మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాము. మంత్రిగారు స్పందించనందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ, కూర్చుంటున్నాను అధ్యక్షా.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో వున్న గ్రౌండ్స్, వాటి కాంట్రాక్ట్స్ విషయంలో అవకతవకలు జరిగాయి. గ్రూపింగ్ చేయడంలో అసలు విషయం చెప్పకనే చెప్పినట్లుగా బయటపెడుతున్నారు. నవంబర్‌లో జరిగే స్పోర్ట్స్ నాటికి పూర్తయ్యే ప్రసక్తి లేదు. కేవలం సభను తప్పుదోవ పట్టించడానికి చేస్తున్నారు. హౌస్ కమిటీ కావాలని అడిగితే తక్కువ సమయం వుందని అంటున్నారు. ఇది వాస్తవం కాదు. ఈ టైమ్ లోపల చేయలేరు. నవంబర్ తరువాత కూడా ఇదే హౌస్‌లో ఈ అంశాన్ని తీసుకువచ్చి, ఈ మంత్రిగారిని అడగక తప్పదు. వారు కాచుకొని వుండాలని మనవి చేస్తున్నాను. ఇంతకుముందు యిచ్చిన వాగ్దానాలలో కూడా ఏ ఒక్కటీ నెరవేరలేదు. ఈ వాగ్దానం నెరవేరుస్తారనే నమ్మకం కూడా మాకు లేదు. కనీసం హౌస్ కమిటీ వేయడానికి ముందుకు రానందుకు మా నిరసనను వ్యక్తం చేస్తున్నాము.
ఉ.9.40

## వెర్మీ కల్చరుకు ప్రోత్సాహం

ప్రశ్న. నెం . 96 (4542-సి)

సర్వశ్రీ డి. శివరాం(కందుకూరు), డి.ఉమామహేశ్వరరావు, ఆర్. ప్రకాష్‌రెడ్డి, కొండబాల కోటేశ్వరరావు – గౌ.వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వ్యవసాయ వ్యర్థ పదార్థాలను వినియోగించడంలో భూసారాన్ని పెంపొందించడానికి వెర్మి కల్చర్ సహాయపడుతుందా?
ఆ) పెద్ద ఎత్తున వెర్మికల్చర్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా?
ఇ) అయితే వివరాలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ):-**

అ, ఆ ) అవునండీ.
ఇ) 2001–2002 సంవత్సరంలో రూ. 22.45 లక్షల వ్యయంతో అనేక గ్రామాలలో 449 వెర్మి కంపోస్టు యూనిట్లను చేపట్టడమయింది. 2002–2003 సంవత్సరానికి రూ.30 లక్షల వ్యయంతో 600 వెర్మి కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

డా. డి. శివరాం :– మేడమ్ స్పీకర్, వర్మి కల్చర్ అనేది అనాదిగా మన రైతు యొక్క కల్చర్‌లోనే ఉంటూ వచ్చింది. అయితే ప్రస్తుతం ఫాస్ట్ యుగంలో సింథటిక్ ఫెర్టిలైజర్స్ వచ్చి, వాటి వాడకం తగ్గిపోయింది. ఇప్పుడు ప్రభుత్వమే వర్మి కల్చర్ యూనిట్లను పెట్టి, రైతులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చినందుకు చాల సంతోషం . ఈ యూనిట్లను ప్రభుత్వ రంగంలోనే పెడుతున్నారా, లేక ప్రయివేట్ వ్యక్తులు ఎవరైనా ముందుకు వస్తే వారికి సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారా? ప్రభుత్వం తరపున ఈ యూనిట్లను పెడితే ఒక్కొక్క దానికి ఎంత ఖర్చు అవుతుంది? ఈ విషయంపై రైతులకు అవగాహన శిక్షణ ఇప్పిస్తున్నారా? రైతు క్లబ్బుల ద్వారా కాని, ఆగ్రో క్లినిక్‌ల ద్వారా గాని రైతులకు దీని గురించి శిక్షణ ఇప్పిస్తారా? మూడవది, సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్లు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రాలు నడుస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఉన్న భూమి యొక్క పరీక్షలు మొదలైనవి జరిపించుకోవడానికి ఈ కేంద్రాలు బాగా ఉపయోగపడుతున్నాయి. అటువంటివి మన రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? కందుకూరులో సెంట్రల్ టొబాకో రీసెర్చ్ సెంటర్‌కు చెందిన 120 ఎకరాల తోట ఉంది. అందులో ఖాళీగా 80 ఎకరాలు వరకు అవేలబుల్‌గా ఉంటుంది. అక్కడ ఒక కృషి విజ్ఞాన కేంద్రాన్ని పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా? దీని గురించి రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడే అవకాశం ఉందా? వెనుకబడిన ఆ ప్రాంత భూముల భూసార పరీక్షలు నిర్వహించుకోవడానికి అది చాల అవసరం . దీని గురించి మంత్రిగారు కృషి చేసి, అక్కడ కె.వి.కె.ను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :– మేడమ్ స్పీకర్, వానపాములు రైతుకు ఎంతో మేలు చేస్తాయి. భూమికి బయో ఫెర్టిలైజర్స్‌గా వర్మి కల్చర్ ఉపయోగపడుతుంది. అట్లాగే, ముఖ్యంగా భూమి యొక్క కోతను నివారించడానికి, భూమిని గుల్లపర్చడం ద్వారా ఎక్కువ నీరు పెనేట్రేట్ అయి, ఎక్కువ రోజుల పాటు నీటి నిలువ సామర్ధ్యాన్ని పెంచుకొని, మొక్కలకు ఎక్కువ రోజుల పాటు తేమ ఇవ్వడం వంటి ఉపయోగాలు కల్గిస్తాయి. అట్లాగే ముఖ్యంగా భూమిలో ఉండే మొక్కలకు ప్లాంట్ న్యూట్రియంట్స్‌ను ఒక క్రమ పద్ధతిలో అందిస్తాయి. అట్లాగే సాయిల్ యొక్క పి.హెచ్.ను న్యూట్రలైజ్ చేయడానికి ఉపయోగపడుతుంది. అట్లాగే ఫ్రూట్స్, వెజిటేబుల్స్ యొక్క తేమ నిలువ సామార్ధ్యాన్ని పెంచుతుంది. అట్లాగే లస్టర్స్‌ను పెంపొందిస్తుంది. ఈ విధంగా వర్మి కల్చర్ అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. అందువల్లే ప్రభుత్వం వీటిని బాగా ఎంకరేజ్ చేస్తున్నది. ప్రయివేట్ రంగంలో వ్యక్తులు కాని, రైతు సంస్థలు కాని, రైతు సంఘాలు కాని ఎన్.జి.ఓ.లు కాని ఎవరు ముందుకు వచ్చినప్పటికీ వాళ్లకు 5 వేల రూ.లు విలువ చేసే 100 కిలోల వానపాములను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అయితే

వారు చేసుకోవలసిన పనల్లా,  100 x 20 "  అడుగులతో ఒక షెడ్‌ను తాటాకులతో కాని కొబ్బరి మట్టలతో కాని చాల తక్కువ కాస్ట్‌లో వేసుకోవచ్చు.  ఇందులో పశువులు ఎరువును కాని, కూరగాయల వేస్ట్ మెటీరియల్‌ను కాని, ఆర్గానిక్ వేస్ట్‌ను గాని పెట్టుకొని చక్కగా తయారుచేసుకోవచ్చు.  ఈ షెడ్‌కు దాదాపుగా 10, 15 వేల రూపాయాల ఖర్చు అవుతుంది.  వానపాములను మాత్రం ఉచితంగా ఇస్తాం . ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్లు ద్వారా, కె.వి.కె. ల ద్వారా  వర్మి కల్చర్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో రైతులకు శిక్షణ ఇస్తున్నాం .  కందుకూరులో సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఉంది, దాంట్లో కె.వి.కె. పెట్టమని గౌ.సభ్యులు సూచిస్తున్నారు.  ఇప్పటివరకు అయితే సర్వసాధారణంగా  ఒక్కొక్క జిల్లాలో ఒక కె.వి.కె.  మాత్రమే నడుస్తున్నది.  ఇంకా అయిదు జిల్లాలో అవి రావలసి ఉన్న సందర్భంగా, గౌరవ సభ్యులు చేసిన ప్రతిపాదనను కూడ పరిశీలించడం  జరుగుతుందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

## తడ వద్దగల ఏకీకృత చెక్‌పోస్టులో అవినీతి

ప్రశ్న .నెం . 97(4925)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) –   గౌ. వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్ర సరిహద్దులలో చెన్నై--కోల్‌కత్తా జాతీయ రహదారిపై (ఎన్.హెచ్. 5) నెల్లూరులో తడ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో ఎటువంటి తనిఖీ లేకుండా అవినీతి కొనసాగుతున్నట్లుగా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) అయితే, పైన పేర్కొన్న చెక్‌పోస్టులో కట్టుదిట్టంగా అవినీతిని అరికట్టేందుకు  ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామారావు )–**

అ) కొన్ని అక్రమాలు జరుగుతున్నట్లుగా సమాచారం ప్రభుత్వ దృష్టికి వచ్చింది.
ఆ)  నెల్లూరు జిల్లా భీమునివారిపాలెం తడ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులో అవినీతిని అరికట్టేందుకు వాహనాలను ఆకస్మిక తనిఖీ, పర్యవేక్షణను మెరుగుపరచడం ఆన్‌లైన్ డేటా ట్రాన్సిమిషన్, వీడియో ఫొటోగ్రఫీ వంటి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : – మేడమ్ స్పీకర్‌గారు, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ,  మొదటి ప్రశ్నను యాక్సెప్ట్ చేశారమ్మా.  అయితే రెండవ ప్రశ్నకు సమాధానం చెపుతూ చెప్పిన విషయాలు అన్నీ కూడ ప్రాసెస్‌లో ఉన్నాయి.  ఇంకా అడాప్ట్ కాలేదు.  మేడమ్, తడ చెక్‌పోస్టు ఒక ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు .  ఇటువంటి చెక్‌పోస్టులను మామూలుగా చాల కీలక ప్రదేశాల్లోనే ఏర్పాటు చేస్తారమ్మా .  ఇలాంటి చెక్‌పోస్టుల వద్ద కమర్షియల్ టాక్సెస్, మైన్స్ అండ్ జియాలజీ, ఫారెస్టు, సివిల్ సప్లయిస్ వంటి డిపార్టుమెంట్ల చెక్‌పోస్టులు కూడ ఉంటాయి.  మీకు తెలుసు మీ శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం దగ్గర కూడ ఒకటి ఉంది.  అది ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టు . అటు ఒరిస్సా బార్డర్, ఇటు తమిళనాడు బార్డర్ దగ్గర ఇటువంటి చెక్‌పోస్టులున్నాయి.  అయితే తడ చెక్‌పోస్టు వద్ద అన్ని డిపార్టుమెంట్లు ఎవరికి తోచింది వారు మూట కట్టుకోవడం వల్ల  ప్రభుత్వానికి యేటా రూ .40,45 కోట్ల నష్టం వస్తున్నది.  ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం .  తమిళనాడులోకి ప్రవేశించడానికిఇది  కీలకమైన చెక్‌పోస్టు..  రోజుకు 1600 నుండి 2000 వరకు  ఆచెక్‌పోస్టు గుండా వెహికల్స్  పోతుంటాయి. ......

మేడమ్ స్పీకర్ : ప్రశ్న వేయండి...

శ్రీ ఎం .ధర్మారావు :- మేడమ్, ప్రయివేట్ చెక్‌పోస్టులకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చే ఆలోచన చేస్తున్నదా?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అమ్మా, ఎట్లాగూ కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వమే ఉంది కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతాల్లో .....

మేడమ్ స్పీకర్ : చల్లా రామకృష్ణారెడ్డిగారూ .......ప్లీజ్ ....మీరు ప్రశ్న అడగండి.

ఉ. 9.50

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : ఫస్టు క్వశ్చన్ అన్‌లోడింగ్ సిస్టం. తడ చెక్‌పోస్టు వద్ద కమర్షియల్ టాక్స్ వాళ్లది 5 ఎకరాల విస్తీర్ణంలో గోడౌన్సున్నాయి. హమాలీలున్నారు. ఏ ఒక్క కీలకమైన వస్తువుల లారీనీ కూడా అన్‌లోడ్ చేసి తనిఖీ చేయడం లేదు. కాబట్టి రోజుకి ఆ విధంగా కనీసం 3 నుంచి 5 లారీల వరకూ అన్‌లోడ్ చేసే ఏర్పాటు చేస్తారా?

రెండవది, వే బ్రిడ్జి. ప్రభుత్వం తడ చెక్‌పోస్టు వద్ద వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తే అది కాస్తా మూన్నాళ్ల ముచ్చటైపోయింది. అది ఎన్నో ఏళ్ల నుంచి మూల పడి వుంది. దానిని అథారిటేటివ్ ఆఫీసర్ సూపర్‌విజన్‌లో ప్రైవేటు వ్యక్తుల ద్వారా గాని, ఈ వే బ్రిడ్జిని నిరాఘాటంగా పని చేయడానికి గాని ఆలోచన చేస్తారా?

మూడవది, చెక్‌పోస్టు ఇన్‌ఛార్జి ఆఫీసరు ప్రస్తుతం డిసిటిఓ, ఎసిటిఓ కాకుండా అంతకన్న హయ్యర్ ఆఫీసరు సిటిఓను గాని, ఏసి ని గాని ఈ కీలకమైన తడ చెక్‌పోస్టు వద్ద ఇన్‌ఛార్జిగా నియమించి, ఇరవై నాలుగ్గంటలూ మూడు షిఫ్టులు తనిఖీ నిర్వహిస్తారా?

నాల్గవది, ఇటీవల ఒక ట్రయల్ వేసి స్కానింగ్, ఎక్స్‌రే కండక్ట్ చేశారు. మినిస్టరు గారు తమ సమాధానంలో కూడా చెప్పారు. ఆన్‌లైన్ ఎక్స్‌రే అండ్ స్కానింగ్ అమలు చేయలేదు. దానిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు? ఇది కూడా వే బ్రిడ్జి లాగా కాకుండా నిరాఘాటంగా పని చేయడానికి చర్యలు తీసుకుంటారా?

ఐదవది, మన రాష్ట్రం బార్డరు తడ చెక్‌పోస్టు పక్కన తమిళనాడు గుమ్మడిపూడి చెక్‌పోస్టు ఉంది. అక్కడి రికార్డ్సును మన రికార్డ్సుతో మామూలుగా వారానికొకసారి తనిఖీ చేసే విధంగా ఒక రూల్ పాస్ చేస్తారా?

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు 5 సప్లిమెంటరీలు వేశారు. అన్‌లోడింగ్ చేస్తారా అని అడిగేరు. అనుమానం ఉంటే తప్పకుండా అన్‌లోడింగ్ చేస్తారు. అక్కడ అన్‌లోడింగ్ చేయడానికి తగిన గోడౌన్సు, స్పేస్ అన్నీ ఉన్నాయి. తప్పకుండా అనుమానం వచ్చినపుడల్లా అన్‌లోడ్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వే బ్రిడ్జి కట్టిన మాట వాస్తవం. అది పనిచేయడం లేదు. అందుకని అక్కడ ప్రైవేటు వే బ్రిడ్జి లో వేమెంటు చేస్తున్నారు. నేను వెళ్లినపుడు చూశాను. గవర్నమెంటు తరపున ఉండే ఈ బ్రిడ్జిని త్వరలోనే సరి చేయడం జరుగుతుంది.

తర్వాత, అక్కడ ఇన్‌ఛార్జిల లెవెల్ పెంచమని అడిగేరు. ఇది పరిశీలనలో ఉంది. అక్కడ హయ్యర్ లెవెల్ ఆఫీసరును వేయాలనే ఆలోచన ఉంది. త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

ఆన్‌లైన్ వీడియో రావడం కోసం ఎక్స్‌పెరిమెంట్ చేశాము. బిఎస్ఎన్ఎల్‌తో, ఇసిఐఎల్‌తో కలిసి ఎక్స్‌పెరిమెంట్ చేయడం జరిగింది. పిక్చర్ బాగానే వస్తోంది. అక్కడ జరిగే అవినీతి, అక్రమాలను పూర్తిగా అరికట్టడానికి దీని ద్వారా అవకాశం ఉంది. ఇసిఐఎల్‌కు ఆర్డరు ఇవ్వడం జరిగింది. త్వరలోనే తడ చెక్‌పోస్టు వద్ద దానిని ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుంది.

గుమ్మడిపూడి వద్ద తమిళనాడు చెక్‌పోస్టుతో రికార్డులు కంపేర్ చేయమంటున్నారు. ఇక్కడున్న కమిషనరు గారు అక్కడున్న కమిషనరు గారు చాలా తరచుగా వెరిఫికేషను, కోఆర్డినేషను చేస్తున్నారు. In fact we are even thinking of establishing the common Check-post by both the Governments. ఇచ్ఛాపురం వద్ద ఈ విధంగా ఒరిస్సా వాళ్లు కూడా ఒప్పుకున్నారు. తమిళనాడు వద్ద చేయడానికి మాట్లాడుతున్నాం. రెండు చెక్‌పోస్టులూ కలిపి పెట్టాలని కూడా ఉంది. ఆ ప్రభుత్వంతో మాట్లాడుతున్నాం. త్వరలోనే తగు చర్య తీసుకుంటాం. ఇప్పుడు కంపేరిజన్ సమస్య కాదు. చెక్‌పోస్టుకు పోయే ఇన్‌కం ఆపడానికి,అక్కడ జరిగే అవినీతి ఆరోపణలను గట్టిగా ఎదుర్కోడానికి, వాటిని నివారించడానికి ప్రభుత్వం చాలా గట్టి చర్యలు తీసుకుంటోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## ప్రయివేటు రంగంలో పశువైద్య సంస్థలను నెలకొల్పుట

ప్రశ్న నెం. 98(4544-కె)

సర్వశ్రీ కె. విశ్వనాథం(ఉంగుటూరు), కె. అచ్చన్నాయుడు, జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), ఆర్.పి. భాంజ్‌దేవ్(సాలూరు), గద్దె బాబూరావు, బి. సత్యానందరావు(కొత్తపేట) – గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) వైద్య రంగంలో వలే ప్రయివేటు రంగంలో పశు వైద్య సంస్థ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల క్రిష్టప్ప) ః**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. విశ్వనాథం ః- అధ్యక్షా, రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్సు పోస్టులు ఎంతో కాలం నుంచి ఖాళీగా ఉన్న మాట వాస్తవమా? అవి పూర్తి చేయడానికి మన గవర్నమెంటు పశు వైద్య కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? వారిని నియమించడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటుందా? రెండవది, ముందు ముందు మరిన్ని ప్రైవేటు కళాశాలలు పెరగకపోతే మనకు కావలసిన డాక్టర్సు కొరత ఏర్పడితే, ఏ విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రభుత్వం దానిని సరి చేస్తుందో ఆ చర్యలను గురించి వివరించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

(శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ నిమ్మల క్రిష్టప్ప :- అధ్యక్షా, మనకు 396 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 124 మంది రిటైర్డ్ డాక్టర్సును కాంట్రాక్టు పోస్టుల కింద పోస్టు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. రెండవది, గత సంవత్సరం 224 మంది వెటర్నరీ గ్రాడ్యుయేట్సు గ్రాడ్యుయేషను తీసుకుని ఉద్యోగ నియామకాల కోసం అప్లికేషను పెట్టుకున్నారు. ఫైలు సర్క్యులేషనులో ఉంది. వాటిని త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుంది. ఇప్పటికి ఉన్న 3 కళాశాలల్లో క్వాలిఫై వచ్చే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ సందర్భంలో గవర్నమెంటు సర్వీసెస్‌కే తక్కువ పడే సందర్భంలో ప్రైవేటులో పనిచేసే ఆసక్తి కూడా తక్కువ చూపిస్తున్నారు. ప్రైవేటులో ఏర్పాటు చేసుకోడానికి అభ్యంతరం తెలపడం లేదు. గ్రాడ్యుయేషను సర్టిఫికెట్ తీసుకుని వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రైవేటులో పెట్టుకోడానికి అభ్యంతరం లేదు. ఆ విధంగా సర్వీసెస్ చేసుకోవచ్చు.

ఉ 10 . 00

## మెస్సర్స్ జాన్సన్ అండ్ జాన్సన్ లిమిటెడ్‌వారి మోసపూరితమైన మార్కెటింగ్ పద్ధతులు

ప్రశ్న నెం .99( 4555-B)

**BY SARVASRI NOMULA NARASIMHAIAH (NAKREKAL)& SUNNAM RAJAIAH** Will the Minister for Health Medical & Family Welfare be pleased to state:

a) Whether it is a fact that reputed organisations like M/s Johnson and Johnson Ltd., are indulging in fraudulent methods of marketing their drugs products like shower to shower etc., through un-licenced whole-sale markets,Kiran Merchants, Pan shops etc., in the State;

b) Whether it is a fact that selling of the above products without any licence in all super bazaars, kirana shops etc., amounts to gross violation of the provisions of the D&C Act, 1940 and Rules, 1945; and

c) If so, the action being taken by the Government in this regard?

**SRI N. JANARDHAN REDDY:**

a) No During the recent raids, the officials of the Drugs Control Administration seized certain house-hold remedy drugs from M/s Ratna Deep Super Market, Secunderabad and from M/s Katyayani Super Market, Hyderabad, cases were registered for violation of Section 18(c) of D&C Act but the wholesalers are involved in the sales of such household remedy drugs to the said super markets.

b) Yes Selling of the said products require licence as per D&C Act 1940 and Rules, 1945. Selling of the above products in all Super Bazaars,Kirana shops etc., without licence amounts to gross violation of the provisions of the said Act.

c) Instructions have been issued to all officers in the State to further intensify the checks. Charge sheets have been filed in Hon'ble Court on 20-02-2002 against M/s. Ratnadeep Super Bazar and against M/s. Katyuayani Super Market on 18-04-2002.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఏమంటున్నారు బి . ప్రశ్నకు సంబంధించి సదరు ఉత్పత్తులను విక్రయించడానికి 1940 డి అండ్ సి చట్టం, 1945 నియమావళి ప్రకారం లైసెన్సు కలిగి వుండాలి . సూపర్‌బజార్లు, కిరాణాషాపులు మొదలైన వాటి అన్నింటిలో లైసెన్సు లేకుండా పై ఉత్పత్తులను అమ్మడం అనేది సదరు చట్టంలోని నిబంధనలను పూర్తిగా అతిక్రమించడం క్రిందకు వస్తుంది అని అంటున్నారు . నేను మంత్రిగారిని తమరిద్వారా కోరేది ఇదే ప్రశ్న నెం . 2742 ఎస్ ఎన్ క్యూ కు సంబంధించి పాపం అరుణగారు మంత్రిగా ఉన్నప్పుడు వారు డాక్టరే . వారు

ఉన్నప్పుడు ఏమన్నారంటే జవాబు చర్చకు రాలేదు గానీ సెక్షన్ 28 క్రింద లైసెన్సు పరిపోతుంది అంటున్నారు . దీనిని 42 వేల లైసెన్స్‌డ్ మెడికల్ షాపుల కంటే అమ్మడానికి వీలులేదు . 2 లక్షల 80 షాపులలో అమ్ముతున్నారు . తమరు ఒకసారి దీనిని గమనించాలి . మెడికేటెడ్ షవర్ టు షవర్ అని చూడండి ఎంత నీటుగా రాశారో .

( షవర్ టు షవర్ పౌడర్ టిన్‌ను చూపించారు )

ఆ విధంగా రాసిన తరువాత 42 వేల షాపులలో అమ్మేబదులు 2 లక్షల 80 వేల షాపులలో అమ్ముతున్నారు . అనేక రకాలుగా రూల్స్ వయొలేట్ చేస్తున్నారు . ఇది డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ రూల్స్‌కు వ్యతిరేకం . దీనికి సంబంధించి అధికారులు పోయినసారి ఒక రకమైన సమాధానం మంత్రిగారికి పంపారు . ఇప్పుడు ఈ రకమైన సమాధానం పంపారు . వారు డాక్టరుగారే, వీరు డాక్టరుగారే . ఇది ట్రేడ్ రూల్స్‌ను వయొలేట్ చేస్తుంది . ఒకటి రెండు కేసులలో అంటున్నారు . ఇది దారుణం . అధికారుల తీరు మంత్రిగారు ఒకసారి గమనించాలి . ఇది 6 సెప్టెంబరు, 2001 లో ముఖ్యమంత్రిగారి ఆఫీసు నుండి రాసినది . తరువాత షవర్ టు షవర్ అనేక రకాలుగా వయొలేట్ చేస్తున్నారు అంటే వారంటారు It is further informed that the Commissioner, Food & Drugs Administration, Maharashtra has been requested for clarification whether they have issued licence to the Johnson & Johnson Limited for manufacture of Shower to Shower. హెచ్ షెడ్యూలు క్రింద అమ్మాలి . మనం ట్రేడ్‌రూల్స్‌ను తయారుచేసుకున్నాము . దాని ప్రకారం నడవవలసిన బాధ్యత ఉంది . మెడికేటెడ్‌ను నాన్ మెడికేటెడ్‌గా ఎక్కడ బడితే అక్కడ అమ్ముతున్నారు . మెడికేటెడ్ అని రాసి అమ్ముతున్నా, ఇప్పటివరకు కేసులు లేవని చెబుతున్నారు . మెడికేటెడ్ ఎక్కడబడితే అక్కడ అమ్ముకోవడం మోసం కాదా ? దీనిపై రియాక్ట్ కావాలని తమరిద్వారా కోరుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, Shower to Shower is not a Schedud H Drug. Salsic Acid is not in that Schedule. దీనికి సంబంధించి మ్యాన్యుఫ్యాక్చరింగ్ వారికే లైసెన్సు ఉండాలి . అమ్ముకునే వారు మన రాష్ట్రానికి సంబంధించి 1320 షాపులకు మాత్రమే లైసెన్సు తీసుకోవడం జరిగింది . ఎక్కడయినా సరే హౌస్‌హోల్డ్ రెమిడీ డ్రగ్స్ లైసెన్సు లేకుండా అమ్మితే నేరం . దీనిపై చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇందులో పోలిథిక్ యాసిడ్ 1 శాతం ఉంది . బోరిక్ పౌడర్ యాసిడ్ కూడా 1 శాతం ఉంది . ఒక డాక్టరుగా ఈ విధంగా మాట్లాడడం చాలా తప్పుదోవ పట్టించడమే అవుతుంది . It comes under Schedule H category. మీరు ఒక డాక్టరుగా ఉండి ఇట్లా మాట్లాడడం న్యాయమా ? Why are you saving this particular company?

డా ఎన్ జనార్ధన రెడ్డి : ఎవరినీ సేవ్ చేయాల్సిన అవసరం లేదు. సాల్సి యాసిడ్ ఉందని క్లియర్‌గా చెబుతున్నాను . Salsic Acid is also not in Schedule H Category. మిగిలిన హౌస్ హోల్డ్ రెమిడీస్ మీ రాష్ట్రంలో లైసెన్సు లేకుండా అమ్మడం నేరం . దీనిపై చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను .

## కర్నూలులో కల్లు అక్రమ విక్రయం

ప్రశ్న నెం . 100 (4545-టి )

సర్వశ్రీ ఎం శిఖామణి (కోడుమూరు), డి గోపాల్(సూర్యాపేట్), ఎం తిప్పెస్వామి, ఎం మారెప్ప (ఆలూరు)- గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) కర్నూలు, కోడుమూరు శాసనసభ నియోజకవర్గాలలో వివిధ షాపులు లైసెన్సులను పొందకుండా అక్రమంగా కల్లు విక్రయిస్తున్న మాట వాస్తవమేనా ?

ఆ) అయితే, గుర్తించిన అట్టి షాపులు ఎన్ని ?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

**మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి ( శ్రీ తమ్మినేని సీతారాం,)**

అ) అవునండీ . కర్నూలు, కోడుమూరు శాసనసభ నియోజకవర్గాలలో కల్లు అక్రమ విక్రయాలకు సంబంధించిన చెదురుమదురు సంఘటనలను గమనించడమయింది .

ఆ) కర్నూలులో 6 కేసులు, కోడుమూరులో 3 కేసులను కనుగొనడమయింది .

ఇ) కర్నూలులో 9 మంది వ్యక్తులను, కోడుమూరులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడమయింది . వారిని ప్రాసిక్యూట్ చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది . కల్లు అక్రమ విక్రయాలను తనిఖీ చేయడానికి తరచూ దాడులు జరపడమవుతున్నది .

శ్రీ ఎం శిఖామణి : తమద్వారా మంత్రిగారిని అడిగేది కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాలలో ఇల్లీగల్ షాపులు లైసెన్సు లేకుండా కల్తీకల్లు విక్రయిస్తున్న మాట వాస్తవమా ? మా నియోజకవర్గం కర్నూలులో అక్కడి బలహీనవర్గాలు, దళితులు, వెనుకబడిన జాతులు, మైనారిటీలు సేవిస్తున్న ఈ అక్రమ కల్లులో క్లోరోఫారం, సిల్వర్, చక్కెర, కండసారంతో చేస్తున్నందున పేదవారికి నరాల బలహీనత, కండ్లు పోవడం జరుగుతున్నది . అక్కడ చెట్లు లేవు . కర్నూలులో తెలుగుదేశం పార్టీ ఎంపి గారు డ్రింకింగ్ వాటర్ ట్యాంకర్ల ద్వారా ఈ కల్తీ కల్లును అన్యాయంగా అమ్మిస్తున్నారు . పలుచోట్ల ఇటువంటి అన్యాయం జరుగుతుందని డిడిఆర్సి మీటింగులో జిల్లా కలక్టరు, ఎస్ పి, జాయింటు కలక్టరుకు చెప్పడం జరిగింది . క్లోరోఫాం కలపవద్దని అంటే ఎక్సయిజ్ డిపార్ట్‌మెంటు వారు కుమ్మక్కయి చేస్తున్నారు కాబట్టి దీనిని అరికట్టాలని అడిగాము, దీనిపై డిడి ఆర్సిలో తీర్మానం కూడా చేశాము . ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు . నా నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో కొద్దిగా కల్లు వస్తుంది . ఈ కల్తీ కల్లు వలన పేద బలహీనవర్గాలు విపరీతమైన అనారోగ్యానికి గురవుతున్నారు . దయచేసి మంత్రిగారు ఏమిచర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ తమ్మినేని సీతారాం : ఇందులో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది . కర్నూలు జిల్లాలోనే కాదు ఇతర జిల్లాల్లో కూడా ఈ విధంగా కల్తీకల్లు వ్యాపారం జరుగుతున్న మాట వాస్తవం అని అంగీకరిస్తున్నాను . దీనిపై దాడులు తీవ్రతరం చేస్తున్నాము . రెండవది ఆరోగ్యం దెబ్బతింటున్నది . డైజోఫాం యూజ్ చేస్తున్నారు అనేది వాస్తవం . దీనిమీద ఈ మధ్యనే ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి దాడులు తీవ్రతరం చేస్తున్నాము . రాష్ట్రంలో అనేక దాడులు నిర్వహిస్తున్నాము . కర్నూలులో ఏదయితే ఉన్నాయని స్పెసిఫిక్‌గా చెబుతున్నారో వారు సమాచారం ఇవ్వగలిగితే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటాము . రెండవది పార్టీల పరంగా వారు చెప్పడం జరిగింది . దయచేసి ఇది సరైన పద్ధతి కాదు . అక్కడ ఎవరు వ్యాపారం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకుంటాము గానీ తెలుగుదేం పార్టీ, కాంగ్రెస్‌పార్టీ, బిజెపి అనే ప్రశ్న కాదు . కల్తీకల్లు వ్యాపారం చేస్తున్న వారిపై ఎట్టి పరిస్థితిలోనూ తీవ్రమైన చర్య తీసుకోవడం జరుగుతుంది . స్పెసిఫిక్‌గా ఇన్సిడెంట్స్ ఉంటే మాకు ఇవ్వండి . ఈ విధమైన ఆరోపణలు మంచిది కాదు .

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

CHAIRMAN: All the papers are deemed to have been laid on the table of the House.

1. A copy in ech of the following Notifications as required under Section 268(4) of the A.P.Panchayat Raj Act, 1994:

   i) GO.Ms.No.374 PR&RD (Rules) dt. 15-12-2001
   ii) GO.Ms.No.40 PR&RD (Rules) dt. 7-2-2002
   iii) GO.Ms.No. 97 PR&RD (Pts.III) dt. 14-3-2002
   iv) GO.Ms.No.98 PR&RD (Pts.III) dt.14-3-2002
   v) GO.Ms.No.250 PR&RD (Rules) dt. 1-7-2002

2. A copy of the Notification issued in G.O.Ms.No.318 Industries & Commerce (IP) dt. 20-7-2002 as required under Section 29 (1) of A.P.Industrial Single Window Clearance Ordinance,2002.

CHAIRMAN:The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10-09 AM.)

**(The House re-assembled at 11.08 a.m. with the Hon'ble Speaker in the Chair)**

## సంతాప ప్రతిపాదన

## భారత ఉప రాష్ట్రపతి శ్రీ క్రిషన్ కాంత్ గారి మృతిపట్ల

SRI N.CHANDRABABU NAIDU: Madam Speaker, I beg to move:

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri K.Krishan Kant, the Vice-President of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, విధి ఏ విధంగా ఉంటుంది అనేదానికి ఇది ఒక ఉదాహరణ. నేను మొన్న ఢిల్లీకి వెళ్లినపుడు ప్రెసిడెంట్‌గా శ్రీ అబ్దుల్ కలామ్ గారు ప్రమాణ స్వీకారం చేసినపుడు ఆయన స్పీచ్‌ని హిందీలోకి ట్రాన్స్‌లేట్ చేసారు. అదే లాస్ట్ టైమ్ నేను వారిని చూడడం. ఆ తరువాత నేను అక్కడ నుంచి వెనుకకు తిరిగి రావడం జరిగింది. అంత తొందరలోనే ఈ వార్తను వింటామని మనం ఎవరూ ఊహించలేదు. ఇది చాలా బాధాకరం. డెస్టినీని మనం ఎవరూ కూడా తప్పించలేమనే దానకి ఇది ఒక ఉదాహరణ అని తెలియజేసుకుంటున్నాను. శ్రీ క్రిషన్ కాంత్ గారు పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్ జిల్లాలో కాట్ మహ్మద్‌ఖాన్ గ్రామంలో ఫిబ్రవరి 28, 1927 నాడు జన్మించారు.

ఉ.11.10

ఆయనది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. వారి తండ్రి లాలా అచ్యంతరాయ్ గారు. ఆయన పార్లమెంట్ మెంబరుగా ఉండేవారు. ఈయన మంచి విద్యావేత్త. ఉర్దూలో మంచి రచయిత. మితభాషి. బెనారస్ యూనివర్శిటీ నుండి ఎమ్.ఎస్.సి. (టెక్నాలజీ) పూర్తి చేసిన తరువాత సి.ఎస్.ఐ.ఆర్.లో సైంటిస్ట్ గా చేరారు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన

పాల్గొనడం జరిగింది. 1942వ సంవత్సరంలో లాహోరులో విద్యాభ్యాసం చేసేప్పుడే, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ అయ్యారు. 1966 నుండి 1977 వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. అంతేకాకుండా, 1980లో లోక్‌సభ సభ్యునిగా ఎన్నికై, పార్లమెంట్ సభ్యునిగా ఉండి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములై, వివిధ కార్యక్రమాలను చేపట్టారు. విదేశీ విధానం, దేశ రక్షణ, భూ సంస్కరణలు, పత్రికా స్వాతంత్ర్యం, ఎన్నికల సంస్కరణలు తదితర అనేక విషయాలకు రూపకల్పన చేశారు. ఆయన Chairman, Joint Parliamentary Committee on Environment గా పనిచేసినప్పుడు, మొట్టమొదటిసారిగా Prevention of Water Pollution Bill ప్రవేశపెట్టడం జరిగింది. ఆయన Science in Parliament అనే త్రైమాసిక పత్రికకు ఎడిటర్‌గా పనిచేశారు. Servents of People's Society లో జీవితకాలం సభ్యునిగా ఉన్నారు. భారతదేశం కూడా న్యూక్లియర్ రంగంలో ప్రగతి సాధించాలని, అప్పుడే దేశ ప్రతిష్ట పెరగగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది జరిగినప్పుడే, దేశ ప్రతిపత్తి కాపాడుకొగలమని ఆయన చెప్పడం జరిగింది. ఆయన సుధీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి వివిధ పదవులను అధిరోహించారు. తరువాత జనతాపార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో ఏ.ఐ.సి.సి. మెంబర్‌గా ఉండి , కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. జనతా పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా 1997 నుండి 1998వ సంవత్సరం వరకు పనిచేశారు. జయప్రకాష్ నారాయణ్ 1976లో స్థాపించిన People's Union of Civil Liberties and Democratic Rights, మొట్ట మొదటి General Secretary గా పనిచేశారు. ఎమర్జెన్సీ కాలంలో 49వ రాజకీయ సవరణకి వ్యతిరేకంగా ఒక నేషనల్ సెమినార్‌ని పెట్టి ముందుకు వెళ్లారు. జయప్రకాష్ నారాయణ గారు స్థాపించిన మరొక సంస్థైన Board of Management of the Gandhian Institute of Studies, Varanasi లో ఆయన సభ్యునిగా పనిచేశారు. ఆయన గాంధేయవాది. సోషలిస్ట్. ఆయన సోషలిజాన్ని నమ్మడమె కాకుండా, ఆచరించిన వ్యక్తి అని తెలియజేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు యంగ్ టర్క్ గా పేరొంది ముందుకు పోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు, గుప్త ధనానికి , ఎన్నికలకి గల సంబంధాలను వివరిస్తూ ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్‌గా ఆనాడు ఉన్న శ్రీ శంకరదయాళ్ శర్మకి ఒక లేఖ వ్రాయడం జరిగింది. అనేక పర్యాయాలు, దేశం కోసం, ఒక మంచి రాజకీయాల కోసం ఆయన కృషి చేశారు. నేషనల్ ఫ్రంట్ ఏర్పడినప్పుడు అందులో ఈయన మెంబర్‌గా ఉండే వారు. ఆయన మీటింగ్స్‌కి రావడం జరిగేది. అప్పటి నుండి నాకు ఈయనతో బాగా పరిచయం ఏర్పడింది. ఆయన చాలా సింపుల్‌గా ఉండేవారు.అందర్ని గౌరవిస్తూ ముందుకు వెళ్లిన వ్యక్తి ఈయన అని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రములో 7.2.1990 నుండి 21.8.1997 వరకు ఈయన గవర్నర్‌గా పనిచేశారు. మన రాష్ట్రములో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లోనూ, సామాజిక కార్యక్రమాల్లోను, అనేక సెమినార్లలోనూ పాల్గొనడం జరిగింది. మన రాష్ట్రంలో గవర్నరుగా పనిచేస్తూనే, ఆయన భారతదేశ ఉపరాష్ట్రపతి గా ఎన్నికైనారు. ఆవిధంగా మన రాష్ట్రానికి ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆయన ఎప్పుడు మాట్లాడినా ఆంధ్ర ప్రదేశ్ అంటే ప్రత్యేక అభిమానం చూపించే వారని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, ఆంధ్ర రాష్ట్రమన్నా, ఇక్కడి ప్రజలన్నా ఎంతొ అభిమానముతో ఉండేవారు. ఆయన ఉపరాష్ట్రపతి అయినా కూడా హైదరాబాద్ రావడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న శ్రీశైలం, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లి, ఒకటి రెండు రోజులు ఉండేవారు. ఆ విధంగా మన రాష్ట్రంతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొన్నారు. ఆయన గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవ చేశారు. ఆయన రాజకీయ జీవితాన్ని ఒకసారి అనలైజ్ చేస్తే, చాలా సింపుల్‌గా ఉండడం, వివాదాలకు స్కోప్ ఇవ్వకుండా ముందుకు వెళ్లారని తెలియజేస్తున్నాను. ఇటువంటి వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటుకి ఆయన గురికావడం, ఆసుపత్రికి తరలించే లోపే చనిపోయినట్లు వార్తలు రావడం జరిగింది. ఇది చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను. ఆయన భోజన అలవాట్లు చాలా సింపుల్‌గా ఉండేవి. ఆయన వెజిటేరియన్. చాలా సింపుల్ అలవాట్లు పెట్టుకొని ముందుకు వెళ్లేవారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. ఆయన చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని తెలియజేస్తున్నాను. ఆయన శ్రీమతి సుమన్ కృష్ణకాంత్ గారు రెడ్ క్రాస్ సొసైటీలో యాక్టీవ్‌గా ఉండడం, మహిళా దక్షత సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెంటి ద్వారా అనేక సేవా కార్యక్ర మాలు హైదరాబాద్‌లో, ఢిల్లీలో చేశారు. లాతూర్‌లో భూకంపం వచ్చినప్పుడు అక్కడ ఉన్న బాధితుల పునరావాసానికి అనేక సేవలు చేశారు. ఇటువంటి వ్యక్తి మరణించడం మన రాష్ట్రానికి ఎంతో నష్టం. మన రాష్ట్రానికి దేశానికి తీరని లోటు అని తెలియజేస్తున్నాను. ఆయన మరణానికి

నా తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్పూర్తిగా భగవంతుని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, కృష్ణకాంత్ గారి మరణం దేశాన్ని, మరీ ముఖ్యంగా మన ఆంధ్ర ప్రదేశ్‌ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం గల కృష్ణకాంత్ గారు, మన రాష్ట్రానికి ఏడున్నర సంవత్సరాల పాటు గవర్నర్‌గా పనిచేశారు. నాకు తెలిసినంత వరకు probably longest Governor who served the State. ఆయన పోస్టు గ్రాడ్యుయేట్‌గా విద్యని అభ్యసించారు.ఆయన రాజకీయ జీవితాన్ని స్వాతంత్ర్య సమరయోధుడుగా మొదలుపెట్టి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో శ్రీమతి ఇందిరాగాంధీ గారి దగ్గర యంగ్‌టర్క్ గ్రూప్స్ అనేక కోర్ గ్రూప్ ని ఏర్పాటు చేసుకొని, సోషల్లీ కన్షియస్ సోషలిస్టుగా ముద్ర పడి అన్ని విధాలుగా తనకుంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని పొందిన వారు ఆయన అని తెలియజేస్తున్నాను. రాజకీయాల్లో నల్లధనం వెలికి రావాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకంగా ఒక ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి. ఆంధ్ర రాష్ట్ర మైతే,ఆయన సారా నిషేధం ఉద్యమం లో ఎప్పటికి మరచిపోలేదు. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి సామాజిక సేవలో ఆయన, ఆయన భార్య శ్రీమతి సుమన్ కృష్ణకాంత్ గారు ప్రత్యేకమైన కృషి చేసేవారు. సారా నిషేధ ఉద్యేమంలో సామాన్య సంఘాలతోబాటు, మహిళా సంఘాలతో కూడా పాలు పంచుకున్న వ్యక్తి. రాజకీయాల్లో నేర చరిత్ర ఉండకూడదని ప్రత్యేకంగా ఆయన మాట్లాడిన విషయం ఈ సభ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటి కృష్ణకాంత్ గారు మన రాష్ట్రానికి చాలా దగ్గరి వారు. ఆయన ఇంకా కొనసాగి ఉండి ఉంటే, దేశానికి ఇంకా ఎక్కువ మేలు చేసే వారు. ఆయన లేని లోటు భారతదేశానికి పూడ్చలేనిది. సాధారణ బ్యాక్‌గ్రౌన్డ్ నుండి వచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తిఆయన. ఆయన లేని లోటు తీర్చలేనిది. ఆయన మృతిపట్ల, ప్రగాఢ సానుభూతిని మా కాంగ్రెస్ శాసనసభా పక్షం తరఫున తెలియజేస్తున్నాను. వారి కుటుంబానికి భగవంతుడు అన్నిరకాల మేలు చేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఉ.11.20

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, ఉపాధ్యక్షులు కృష్ణకాంత్‌గారు మొదట్లో జనతాపార్టీ ఫార్మ్ అయినపుడు చండీఘర్ నుండి ఎంపికయ్యారు. అప్పటి నుంచి వారిని నేను చూస్తున్నాను. వారు వారి యొక్క సతీమణి సుమన్ కృష్ణ కాంత్ గారు ఇద్దరూ కూడా స్వాతంత్రోద్యమం నాటి నుంచి గాంధీ గారి యొక్క అడుగుజాడలలో నడుస్తూ ఖాదీనే కట్టాలనే వారు . అలా వారు తమ చివరి వరకూ ఆయన ఆచరించారు. 1996 సంవత్సరంలో ఆయన మన రాష్ట్రం గవర్నరుగా ఉన్నపుడు కోనసీమలో తుఫాను వచ్చినపుడు అక్కడ ఆర్ఎస్ఎస్ కట్టించిన గృహాలను ప్రారంభించడం జరిగింది. అప్పుడు వారియొక్క సామాజిక స్పృహ, ఆలోచనా విధానం, పేద ప్రజానీకం గురించి వారి ఆలోచన, ఏవిధంగా వారిని ముందుకు తీసుకుపోవాలన్న ఉద్దేశ్యంతో వారు ఇచ్చిన సందేశం చాలా స్పూర్తిదాయకం . అది ఈ రోజుకూ నాకు గుర్తుంది. వారు మన రాష్ట్రంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనే వారు. వారు గవర్నరుగా అందరికీ అపాయింట్‌మెంట్స్ ఇచ్చే వారు. వాటిని చూసినట్లయితే అందులో వారు రాష్ట్ర అభివృద్ధి కోసం , సామాజిక సంస్కరణల గురించి చక్కగా మాట్లాడుతూ ఉండే వారు. ఇక్కడ నుంచి వారు ఉపాధ్యక్షులుగా వెళ్లిన తర్వాత కూడా ఆయన మన రాష్ట్రాన్ని అనేక సార్లు విజిట్స్ చేశారు. మన రాష్ట్రం బాగోగుల గురించి తెలుసుకునే వారు. అలాంటి వ్యక్తి ఈ రోజు ప్రొద్దున చనిపోయారని తెలియగానే నేను ఎంతో దిగ్భ్రాంతికి గురయ్యాను. వారి మృతి పట్ల బిజెపి పార్టీ తరఫున విచారణ తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి ప్రతిపాధించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, కృష్ణకాంత్ గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి సతీమణికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید سجاد- محترم کرشنا کانت صاحب کے انتقال کی خبر جیسے عام ہوئی عوام میں ایک غم کی لہر دوڑ گئی- انھوں نے جب آندھرا پردیش میں گورنر کی حیثیت سے دستور کے دائرہ میں رہے کر اپنے فرائض انجام دیئے- آندھرا پردیش کی عوام انھیں بھول نہیں سکتی- شہر حیدرآباد میں رمضان کے مہینہ میں جب کبھی بھی پرانے شہر کا دورہ کرتے یہاں کی عوام کی تکلیف کو دیکھ کر اسے دور کرنے کی کوشش کرتے- ہم جب کبھی بھی عوامی مسائل کو لے کر ان سے نمائیندگی کرنے کیلئے جاتے وہ ہم سے بہت ہی اچھے انداز میں بات کرتے، مسائل کو سنتے اور اس پر غور کرتے اور اس کو حل کرنے کا تیقن دیتے- وہ ہندوستان کے نائب صدر بنے وہ ایک سیکولر کردار کے حامی تھے- میں اور ہماری پارٹی مجلس اتحادالمسلمین ان کے انتقال پر ان کے افراد خاندان کے غم میں برابر کی شامل ہے-

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, పుట్టిన ప్రతి మనిషీ గిట్టక తప్పేది కాదు. అయినా ఎవరి జీవిత కాలంలో చేసేటువంటి కార్యక్రమాలు అవి చిరస్మరణీయంగా ఉంటాయి. అలాంటి వ్యక్తులలో ఒక గొప్ప వ్యక్తి శ్రీ కృష్ణకాంత్ గారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి భారత ఉప రాష్ట్రపతిగా అనేక పదవులలో, అనేక రకాల కార్యక్రమాలలో ఆయన ఉన్నప్పటికీ కూడా వారి విశిష్టత , గొప్పతనం ఎంతో కొనియాడతగినది. ప్రత్యేకించి సామాజిక సేవలు, సివిల్ సేవలలో ఆయన గొప్పతనం అవుపడుతుంది. ఏమైనా ఈ నాడు ఉన్నటువంటి క్లిష్టపరిస్థితులలో ఆయన మనకు దూరం అవడం దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఆయన మరణించడం అత్యంత బాధాకరమైన విషయం . ఆయన మరణించిన సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని సిపిఐ (ఎం ) పక్షాన నేను సంపూర్తిగా బలపరుస్తూ , వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు(సిద్ధిపేట) ః- అధ్యక్షా, శ్రీ కృష్ణకాంత్ గారి మృతి చాలా విచారకరము, బాధాకరమైన విషయం . ఈ నాడు శాసన సభ జరుగుతా ఉన్న సమయంలో వారి మరణ వార్త తెలియగానే , ఒక్క సారిగా సభ మూడ్ అంతా పాడైంది. వారు రాష్ట్ర గవర్నరుగా మన రాష్ట్రానికి చాలా సేవలు అందించారు. వారు చక్కటి విలువలతో తమ జీవితాన్ని కడదాకా గడిపారు. ఆదర్శ వ్యక్తి. కాంగ్రెసు పార్టీలో యంగ్ టర్క్ టీములో చాలా ప్రతిభావంతమైన పాత్ర నిర్వహించారు. కాంగ్రెసు పార్టీలో ,సోషియల్లీ కాన్షియస్ సోషలిస్ట్ గా పని చేశారు, ఆయన బ్రహ్మాండమైన పేరు ప్రతిష్టలను ఆర్జించారు. రాజకీయాలలో కూడా వారు ఎప్పుడూ కూడా కాంప్రమైజ్ కాకుండా , విలువలకు వెలితినీయకుండా, తాను ఎంచుకున్న పంధాలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. వారు లేని లోటు తీరనిది. వారి మృతి పట్ల తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి సతీమణి సుమన్ కృష్ణకాంత్ గారికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I share all the sentiments that have been expressed in this House. We grew upon as full citizens in free India over a debt of gratitude to all those who fought for our independence. Krishna Kantha garu was a Gandhian to the core. In fact, people were trained from simplicity in life and to bring our youth back on to the Gandhian path he wanted to promote the symbol of Bapu Ghat also in our State. He took great interest in that. I remember him being bothered about the deterioration in public life. He took keen interest when our Tenth Legislative Assembly was talking about ethics for which he gave great importance. I remember him even as the Chair-Person of Rajya Sabha who was keen and constituted a Committee on Ethics in Rajya Sabha which interacted with all the political parties in the country on ethics in public life. I had the honour of being a witness in one such Committee meetings held in Rajya Sabha and he took a note of our political party as what our thinking was on restoring ethics in public life. We will miss one of God's good man and a prominent citizen of our country. We will miss him.

ఉ.11.30

This is untimely and shocking demise. That news came in this morning. We wish that his soul should rest in peace and I wholeheartedly support the resolution brought before this House by the Leader of the House.

Thank you.

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు:అధ్యక్షా, భారత ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్‌గారి మరణం భారతదేశానికి తీరని లోటు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. కృష్ణకాంత్‌గారు ఒక ప్రత్యేకమైనటువంటి వ్యక్తిత్వంగల వారు. వారి తండ్రిగారు స్వాతంత్ర్యఉద్యమంలో పాల్గొనడమే కాకుండా స్వాతంత్ర్యానికి పూర్వమే ఆనాడు ఉన్నటువంటి సెంట్రల్ పార్లమెంటులో ఆయన సభ్యులుగాకూడా ఉన్నటువంటి వారు. అట్లాగే కృష్ణకాంత్‌గారు విద్యార్థి దశలో స్వాతంత్ర్య ఉద్యమంవైపు ఆకర్షితుడై క్విట్ ఇండియా మూమెంటులో పాల్గొన్నటువంటి వ్యక్తి. వారు ముందు నుంచి సోషలిస్టు భావాలతో సైంటిస్టుగా ఎంతో ఉన్నతమైనటువంటి విద్యను ఆర్జించి అదే సమయంలో సమాజ హితాన్ని కోరినటువంటి వ్యక్తి. అందువల్లనే ఇందిరాగాంధీగారు ఒక సమయంలో కొన్ని మౌలిక మార్పులు తీసుకొని వచ్చే దానికి చేసినటువంటి ప్రయత్నం సందర్భంగా చంద్రశేఖర్‌గారితో కలిసి ఆవిడకి ఆనాడు యంగ్‌టర్క్‌లుగా ఎంతో మద్దతు అందించారు. మరి కొన్ని సంవత్సరాల తరువాత భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిహరించబడే స్థితికి వచ్చి అత్యవసర పరిస్థితి విధించబడినప్పుడు ఆ నియంత్రుత్వ పోకడలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటం చేసినటువంటి వ్యక్తి. జయప్రకాష్‌నారాయణగారి ఆధ్వర్యంలో ఆ నాడే అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా, పత్రికా స్వాతంత్ర్యానికి ఏర్పడినటువంటి ముప్పుని ఎదుర్కొనే దాంట్లో రామనాద్‌గోయంకా గారియొక్క సహచర్యంతో 49వ రాజ్యాంగ సవరణకి వ్యతిరేకంగా పోరాడడానికి ఆ రోజుల్లో ఎంతో ధైర్యం కావాలి. ఒక నేషనల్ సెమినార్ కండక్టు చేయడానికి ఎంతో ధైర్యంగా వ్యవహరించిన వ్యక్తి.

దీర్ఘకాలం రాజ్యసభ, లోకసభ్యుడుగా ఉన్నటువంటి అనుభవంతో రాజ్యసభ చైర్మన్‌గా చాలా సమర్థవంతంగా ఆ సభా కార్యకలాపాలను నిర్వహించడంలో ఆయనకు ఆయనే సాటిగా ఉంటూ వచ్చారు. ఆయనకు ఎల్లప్పుడు పుస్తక పఠనంలో ఎంతో ఆసక్తి. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా లక్షలాదిమంది ప్రజలయొక్క హృదయాలలో ఆయన ఒక సుస్థిరమైన స్థానాన్ని పొందాడు. ఏ జ్చిట ఛ్ఛిౌర్ఝు ఠ్చిటడఛ్చీఝుట్ట్ౌటజ్ఛి జ్ఝుట్టటౌజ్టజ్ఛి ఇ్ౌఇజ్ఞా ౌజ అఛీజిట్చ ్కట్చఛ్చీటఱజి. చాలా సందర్భాలలో ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పుడు మన పార్లమెంటు సభ్యులకు, ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన వారిని వారి ఇంటికి ఆహ్వానించి బ్రేక్‌ఫాస్టు కాని భోజనం కాని పెట్టేవారు . ఇక్కడ మన రాష్ట్రం యొక్క యోగక్షేమాలు, వివిధ ప్రాంతాలలో అభివృద్ధి ఎట్లా జరుగుతుంది, ప్రజలు ఎట్లా ఉన్నారు, సంస్థలు ఎట్లా ఉన్నాయి అనే వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎంతో కీన్ ఇంటరెస్టు ఆయన చూపించుతూ ఉండే వారు. అటువంటి గొప్ప వ్యక్తి ఈ రోజు అకస్మాతుగా మన మధ్య లేకుండా ఉండడం చాలా బాధాకరం . వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ యొక్క భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం .

శ్రీ డి.శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, మీరు ఉన్న స్థానం నుంచే 8సార్లు ఈ సభను ఉద్దేశించి కృష్ణకాంత్‌గారు ప్రసంగించారు. భారత ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్‌గారి మరణ వార్త విన్నప్పుడు మొత్తం హౌస్ అంతా దిగ్భ్రాంతి చెందిన విషయం మనందరం కళ్లారాచూశాము. అప్పటికి ధృవీకరించనప్పటికి క్వొశ్చన్ అవర్ నడుస్తున్నప్పటికి కూడా అసలు హౌస్ అనేది ఆర్డర్లో లేకుండా పోయింది. అందరు మాట్లాడుకోవడం ఇటు నుంచి అటుపోవడం, అటునుంచి ఇటు పోవడం మూడ్ ఆఫ్ ద హౌస్ ఒక రకంగా మారింది. దానిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు . వారి పట్ల ఉన్న గౌరవం, మర్యాద, అభిమానం ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులకు అంత ఉంది అంటే వారు అంటే ఎంత గౌరవం అనేది మనం అర్థం చేసుకోవచ్చు. తాను నమ్ముకున్న విధానాల పట్ల విశ్వాసంతో ఏ త్యాగానికైనా సిద్ధపడే వ్యక్తి . తన చిన్నతనం నుంచే సోషలిస్టు భావాలపైన విశ్వాసంతో ఎదిగిన వ్యక్తి. యంగ్‌టర్క్స్ చంద్రశేఖర్, మోహన్‌ధారియా, రామధన్ వార్లతోబాటుగా ఇందిరాగాంధీతో ఎంతో సహకరించి ఆమె సోషలిస్టు విధానాల ప్రకారం

సోషలిస్టిక్ ప్యాటరన్ ఆఫ్ సొసైటీ ఎస్టాబ్లిష్ చేయడానికి ఆమె తీసుకున్న చర్యల్లో భాగంగా ఒక సిండికేట్‌కి విరుద్ధంగా నిలబడ్డ ఘనత దక్కిన కొద్దిమందిలో కృష్ణకాంత్‌గారు కూడా ఉన్నారు. సమయం వచ్చిన నాడు వారికి నచ్చని విషయాల్లో ఆమెతో విబేధించిన చరిత్ర కూడా కృష్ణకాంత్‌గారికి ఉండేది. అంత గొప్ప వ్యక్తి మరి ఈ నాడు లేకపోవడం దురదృష్టకరం అంటే సబబుగా ఉంటుందో, లేదో, నాకు తెలియదు కాని ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు కూడా ఆయనను ఆవేదనకు గురి చేశాయని చెప్పడం తప్పు ఏమి లేదు. అయినప్పటికి కూడా భగవంతుడు వయస్సు రాసి పెడతాడు, పుట్టడం ఎట్లా అయితే రాసిపెడతాడో, పోయేది కూడా భగవంతుని ఇష్టప్రకారమే జరుగుతుంది. నేను మూడుసార్లు మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే, మూడు సార్లు కూడా ఆయన ద్వారానే ప్రమాణస్వీకారం చేసే అవకాశం నాకు కల్గింది. తద్వారా వారిని ఎన్నోసార్లు కలవడం వారితో ఒక సన్నిహిత సంబంధం వున్నది. నాకుటుంబంలో మా అబ్బాయి పెళ్లి అయితే వారి సతీమణితో వచ్చి ఆశీర్వదించిన సంఘటన నాకు గుర్తుకి వస్తావుంది. ప్రజలను గౌరవించడం, బీద వారిని దగ్గరకు తీయడం, అట్టడుగు ప్రజానీకం శ్రేయస్సు కొరకు ఎటువంటి నిర్ణయలకైనా ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడమేకాకుండా తాను స్వయంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఆరితేరిన వ్యక్తి. కృష్ణకాంత్‌గారి మరణం ఈ దేశానికి తీరని లోటు . ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు ఆయనకు ఉన్న సన్నిహిత సంబందాలవల్ల 7 1/2 సంవత్సరాలు పాటు గవర్నరుగా ఉండి ఈ రాష్ట్రం నుంచే ఉపరాష్ట్రపతిగా కృష్ణకాంత్‌గారు వెళ్లారు . వారి మరణం రాష్ట్రానికి, మనందరికి కూడా కుటుంబంలో ఎవరో పోయినట్లుగా బాధగల్గిస్తున్న సమయంలో వారి కుటుంబానికి ప్రత్యేకంగా సుమన్ కృష్ణకాంత్‌గారికి భగవంతుడు ఈ యొక్క తీవ్రమైన నష్టాన్ని మరి తొలగించి ఈ పరిస్థితులలో ఆమెకు భగవంతుడు ధైర్యసాహసాలు ఇచ్చి ఆమె సోషల్ వర్క్‌లో ఇన్‌వాల్వు అయి కృష్ణకాంత్‌గారి ఉద్దేశ్యాలను కూడా ఆమె ముందుకు తీసుకొనివెళ్లే విధంగా భగవంతుడు ఆయురారోగ్యాలు ధైర్యసాహసాలు ఇవ్వాలని కోరుకుంటూ కృష్ణకాంత్‌గారి ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకుంటూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను సపోర్టు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.40

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, ఈనాడు కృష్ణకాంత్‌గారి మరణవార్త సభలోని మనందరిని దిగ్భ్రాంతిపరచింది. మేము ప్రశ్నలకు జవాబులిచ్చే పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు ఈ విషయం తెలిసి మేము చాలా షాక్‌కు గురై ఆందోళన చెందిన విషయాన్ని తమకు తెలియచేస్తున్నాను. కృష్ణకాంత్‌గారు సమకాలీన సామాజిక సమస్యలను తనకున్న పదునైన మేధస్సుతో విశ్లేషించగలిగిన వ్యక్తి. అటువంటి విశ్లేషణలను సూటిగా భాషలో నిర్భయంగా వ్యక్తంచేయగలిగిన శక్తి ఉన్నటువంటి వ్యక్తి. ఆనాడు క్విట్ ఇండియా మూవ్‌మెంట్‌లో, ఆ తరువాత లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ మొదలుపెట్టినటువంటి ఉద్యమంలో నిర్భయంగా తనకు ఉన్న భావాలను చెప్పటమేకాకుండా వాటిని కార్యరూపంలో పెట్టటానికి పదవిగాని, ఒకప్పటి నమ్మకాలుగాని వారికి అడ్డంకిగా నిలిచే ప్రసక్తే లేదు. యంగ్ టర్క్‌గా కాంగ్రెస్‌పార్టీలో గుర్తింపుపొందిన వీరు సోషలిస్ట్ ఓరియంటేషన్ పార్టీ పాలసీలలో తద్వారా ప్రభుత్వ పాలసీలలో తీసుకరావటానికి చంద్రశేఖర్ మోహన్‌ధారియాగారితో కలిసి నిర్వర్తించిన పాత్ర మరచిపోలేనటువంటిది. లోక్‌నాయక్ జె.పి. నారాయణగారిలాగానే సోషలిజం గాంధేయ సిద్ధాంతంతో తప్పక సాధించవచ్చనే శాస్త్రీయ దృక్పథంతో మన కళ్లముందు గట్టిగా నిలచిన వ్యక్తులలో కృష్ణకాంత్‌గారు ఒకరు. వారు మంచి రచయిత, ఇంటలెక్చువల్. గాంధీగారు నమ్మినటువంటి ప్రొహిబిషన్‌ను మన రాష్ట్రంలో అవలంభించినప్పుడు వారు నిర్వర్తించిన పాత్ర మనందరకూ గుర్తున్నది. ఆయన మరణం మన దేశ రాజకీయాలలో సోషలిస్ట్ వ్యవస్థకే ఒక తీరనిలోటని నేను భావిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, కృష్ణకాంత్‌గారి మరణంపట్ల మన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసుకుంటూ ఈ సందర్భంగా మన రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ హాలిడే డిక్లేర్ చేస్తున్నాము. త్రీ డేస్ మౌర్నింగ్ డేస్‌గా డిక్లేర్

చేస్తున్నాము. కృష్ణకాంత్‌గారికి, మన రాష్ట్రానికి అవినాభావ సంబంధం ఉన్నది. యుసఫ్‌గూడాలో మనం ఒక పార్క్ నిర్మించాము. కృష్ణకాంత్‌గారి గుర్తుగా ఆ పార్క్‌కు వారి పేరు పెట్టి అక్కడ వారి శిలావిగ్రహం ఒకటి ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నామని నేను మీకు తెలియచేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: భారత ఉపరాష్ట్రపతి శ్రీ కృష్ణకాంత్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ కృష్ణకాంత్‌గారు పంజాబ్ రాష్ట్రంలో అమృతసర్ జిల్లాలోగల కోట్ మహ్మద్‌ఖాన్ గ్రామంలో ఫిబ్రవరి 28, 1927వ సంవత్సరంలో జన్మించారు. ఆయన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబానికి చెందినవారు. వీరి తండ్రి శ్రీ లాలా అచింత్‌రామ్ పార్లమెంట్ మెంబర్‌గా ఉండేవారు. శ్రీ కృష్ణకాంత్‌గారు గొప్ప విద్యావేత్త , ఉర్దూలో మంచి రచయిత. వీరు బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎస్.సి. టెక్నాలజి పూర్తిచేసిన తరువాత సి.ఎస్.ఐ.ఆర్.లో సైంటిస్ట్‌గా పనిచేశారు. శ్రీ కృష్ణకాంత్‌గారు స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1942లో ఆయన లాహోర్‌లో విద్యాభ్యాసం చేసేప్పుడు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. వీరు 1966 నుండి 1977 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. తరువాత 1980 వరకు లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. విదేశీ విధానం, దేశ రక్షణ, భూసంస్కరణలు, పత్రికా స్వాతంత్ర్యం, ఎన్నికల సంస్కరణలు మొదలగు విధానాల రూపకల్పనలో ఎనలేని కృషిచేశారు. వీరు సైన్స్ ఇన్ పార్లమెంట్ అనే త్రైమాసిక పత్రిక ఎడిటర్‌గా కూడా పనిచేశారు.

వీరు సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్ సొసైటి జీవితకాల సభ్యుడిగా ఉన్నారు. వీరు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో కాంగ్రెస్‌పార్టీలో వివిధ ముఖ్యమైన పదవులలో పనిచేశారు. శ్రీ కృష్ణకాంత్‌గారు ప్రముఖ గాంధేయవాది, సోషలిస్ట్. శ్రీ కృష్ణకాంత్ మన రాష్ట్ర గవర్నర్‌గా 7-2-1990 నుండి 21-8-1997 వరకు పనిచేశారు. ఈ కాలంలో వారు మన రాష్ట్ర ప్రగతికి ఎంతో తోడ్పడ్డారు. మన రాష్ట్ర గవర్నర్‌గా ఉండి 1997 ఆగస్ట్‌లో ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా ఆయన భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం. మంచి గుణాలు, మంచి ఆలోచనలు, సేవాతత్పరత ఆయనను అత్యున్నత శిఖరాలకు చేరేలా చేశాయి. శ్రీ కృష్ణకాంత్‌గారి మరణవార్త మన రాష్ట్రాన్నేకాక యావత్ దేశాన్ని దిగ్భ్రాంతిపరచింది. వీరి వయస్సు 75 సంవత్సరాలు. ఆయన లేని లోటు తీరనిది. వారి శ్రీమతి సుమన్ కృష్ణకాంత్‌గారికి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ సభ తెలియచేస్తున్నది. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించవలసినదిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: With the consent of the House, I adjourn the House *Sine die.*

(Then the House adjourned *Sine die* at 11.47 a.m.)